మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

**23.06.2025** సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 67 | పేజీలు : 8 Pages : 8 | **Published from : Karimnagar**


## స్వల్ప ఆధిక్యం

07

ఐదు వికెట్లతో చెలరేగిన బుమ్రా




సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


# ఇరాన్‌పై అమెరికా భీకరదాడి

## ఆపరేషన్ మిడ్నైట్ హ్యామర్ పేరిట విధ్వంసం






- 125 వార్జెట్లు..14 బంకర్ బస్టర్ బాంబులు..
- 30 తోమహాక్ క్షిపణులు.. 7 బి-2 బాంబర్లతో ఏకకాలంలో దాడి
- మూడు ఇరాన్ కీలక అణు స్థావరాలు ధ్వంసం
- 18 గం.ల ఏకధాటి ప్రయాణం 25 నిమిషాల్లో ఆపరేషన్ సంపూర్ణం
- ఒండు వారాలు గడువంటూ రెండ్రోజుల్లోనే వార్లోకి
- అమెరికాలో హైఅలర్ట్.. నగరాల్లో భద్రత పెంపు
- గ్లోబల్ విమానాల దారి మళ్లింపు, మిడిల్‌స్ట్ దూరం
- అమెరికా దాడికి రష్యా-చైనా, సౌదీల ఖండన

యావత్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నట్టుగా, ఇరాన్ అణు కార్యక్రమానికి చెక్ పెడుతున్నట్టుగా ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా ఆదివారం తెల్లవారుజామున భీకరదాడులు చేసింది. ఆపరేషన్ మిడ్నైట్ హ్యామర్ లో భాగంగా అమెరికాలోని మిస్సోరి నుంచి 125 యుద్ధ విమానాలతో, బంకర్ బస్టర్ బాంబులతో ఆరంభించిన ఈ భీకరదాడులు ఇరాన్ గడ్డపై 25 నిముషాల్లోనే పూర్తి కావడం విశేషం.

## కాళ్ల బేరానికి రావాల్సిందే..

- ఇరాన్‌కు మరో దారిలేదు..
- యుద్ధం ముగింపునకు ఒప్పుకోవాల్సిందే
- లేదంటే మరిన్ని భీకర దాడులు తప్పవని
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- శక్తి ప్రదర్శిస్తేనే శాంతి..
- జయప్రదంగా ట్రంప్ ప్రదర్శన
- ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు

04





## భారీ మూల్యం చెల్లించక తప్పదు

- ట్రంప్.. సిద్ధంగా ఉండు
- చరిత్రలో నిలిచిపోయే
- గుణపాఠం చెబుతాం
- అమెరికా ఆరంభించింది..
- మేం ముగిస్తాం
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరిక
- ఇజ్రాయెల్పై క్షిపణుల వర్షం



## ఉద్రిక్తత తగ్గించుకుని శాంతి నెలకొల్పండి

ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్ సంభాషణలో మోదీ పిలుపు



## ప్రభుత్వానికి ఆదాయం రాబట్టండి

నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచండి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ భేటీ



## రాబోయే మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు

ఆగస్టు 15 నాటికి భూభారతి ద్వారా రైతులకు స్వాతంత్రం కల్పిస్తాం
రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

03

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తు న్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి పేర్కొన్నారు.



## నేడు కేబినెట్ భేటీ

- ప్రధాన అజెండాగా
- స్థానిక పోరు, బనకచర్ల
- మధ్యాహ్నం 3.00 గంటలకు
- సచివాలయంలో సమావేశం
- చర్చకు కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక
- ఏపీ సీఎం చంద్రబాబుతో
- భేటీ అయ్యే తేదీల ఖరారు?
- పార్టీపరంగా 42 శాతం బీసీ
- రిజర్వేషన్ల అమలుకు సమాలోచనలు

02

**సీఎం రేవంత్‌రెడ్డితో... డాక్టర్ నోరి దత్తాత్రేయుడు భేటీ**

# రాష్ట్రానికి ఏకైక రక్ష బీజేపీనే..

## కాంగ్రెస్ పాలన అంతా అవినీతే



- చేతులెత్తేసిన రేవంత్
- గాలిలో దీపంలా సంక్షేమం
- డిక్లరేషన్ల పేరుతో వెన్నుపోటు
- ఒకే కుటుంబం చేతిలో
- బలైపోయిన త్యాగాల తెలంగాణ
- వికసిత భారత్ సంకల్ప సభలో
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**జనతా న్యూస్, హైదరాబాద్ :** అప్పులు ఇచ్చేవారు లేరవి, తనను నమ్మేవారు లేరని చేతులెత్తేసిన సీఎం రేవంత్‌రెడ్డి పాలనను, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని బీజేపీ రాష్ట్ర అధ్యపడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. నాలుగు కోట్ల ప్ర జల ఆకాంక్షలను నెరవేర్చడంలో వీఆర్ఎస్, కాంగ్రెస్, కేసీఆర్, రాహుల్ గాంధీ

మిగతా 2 లో



## నవవరుడి హత్య

- పెళ్లయిన నెలకే సర్వేయర్ తేజేశ్వర్ మర్డర్
- భార్య, అత్త హత్య చేయించారంటూ
- బాధిత కుటుంబం ఆరోపణ
- దుండగులకు సుపారీ ఇచ్చి
- చంపించారన్న మృతుడి సోదరుడు
- బ్యాంక్ మేనేజర్తో వివాహేతర
- సంబంధమే కారణమా?
- జోగులాంబ గద్వాల జిల్లాలో ఘటన

02



## ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకెళ్లాల్సిందే!

### గత సర్కార్ హేయమైన చర్యలకు పాల్పడింది

- నిష్పక్షపాతంగా సిట్ విచారణ జరపాలి
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

02

## విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు!



03

- ట్రైబల్ కమ్యూనిటీస్ జేఏసీ
- రాష్ట్ర అధ్యక్షుడు నెనవత్
- నాయక్ ఫిర్యాదు
- విచారణ జరుపుతామన్న
- రాయదుర్గం పోలీసులు

# నేడు కేబినెట్ భేటీ

**ప్రధాన అజెండాగా స్థానిక పోరు, బనకచర్ల**

**మధ్యాహ్నం 3.00 గంటలకు సచివాలయంలో సమావేశం**

**చర్చకు కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక**

**ఏపీ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యే తేదీల ఖరారు?**

**పార్టీపరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు సమాలోచనలు**



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడమే ప్రధాన ఎజెండాగా సోమవారం సచివాలయ ంలో మంత్రిమండలి సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. మధ్యా హ్నం మూడు గంటలకు ప్రారంభమ య్యే ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశము న్నట్టు తెలుస్తోంది. బనకచర్ల ప్రాజెక్టుపై సచివాలయంలో ఇటీవల నిర్వహించిన అఖిలపక్ష ఎంపీల సమావేశంలో చర్చించిన అంశాలను, ఎంపీలు వెలిబుచ్చిన అభిప్రాయా లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఎంపీల భేటీ జరిగిన మరుసటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లి కేంద్ర జలవనరుల శాఖా మంత్రి పాటిల్, అటవీ, పర్యావరణ శాఖా మంత్రి భూపేష్ యాదవ్ విడి విడిగా సమావేశమై బనక చర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న నష్టాన్ని వివ రించి ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరిన సంగతి తెలి సిందే. కేంద్ర మంత్రులతో జరిపిన చర్చల వివరాలను కూడా ముఖ్య మంత్రి రేవంత్ మంత్రులకు చెప్పనున్నారు. బనకచ ర్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని ఢిల్లీ పర్యటనలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లా డుతూ ప్రకటించిన సీఎం రేవంత్ ఈ అంశంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా ఈ నెలాఖరు లోపు ఈ భేటీని హైదరా బాద్లో నిర్వహించి చంద్రబాబును ఆహ్వానించాలని భావిస్తు న్నట్టు సమాచారం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడి చంద్రబాబుతో నిర్వ హించేసమావేశ తేదీలను ఖరారు చేయాలని తెలంగాణ సీఎస్ రామకృష్ణారావును కోరే అవకాశం ఉన్నట్టు సమా చారం. బనక చర్ల ప్రాజెక్టుపై మంత్రులకు అవగాహన కల్పిం చేందుకు నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్గ భేటీలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వను న్నట్టు సమా చారం. పది రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ భేటీలోనే కాళే శ్వరం, ఇతర ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ఇచ్చేందుకు సిదమైనా మంత్రిమండలి సమావేశం పొద్దుపోయేదాకా సాగడంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసు కున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఇచ్చిన నివేదికపై కూడా చర్చించి బాధ్యు లైనవారిపై తీసుకునే చర్యలను ఖరారు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చేపట్టవలసిన కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్టు సమాచారం. రిజర్వేషన్లపై న్యాయస్థానం ఇచ్చే తీర్పు ముం దుకు వెళ్లాలని భావించినప్పటికీ న్యాయస్థానం వ్యవహారం ఎప్పటికి తేలుతుందో అన్న సందిగ్ధత నెలకొని ఉన్న నేప థ్యంలో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి ఎన్నికలకు వెళితే సానుకూల ఫలితాలు వస్తాయన్న ధీమాతో ఉన్నట్టు సమాచారం. ఆదివారం నిజామాబాద్ పర్యటనకు వెళ్లిన పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సోమ వారం జరుగుతున్న మంత్రిమండలి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్ల డించారు. కాగా రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలన్న డిమాండ్పైకూడా చర్చించనున్నట్టు సమాచారం

### సీఎం రేవంత్‌రెడ్డితో... డాక్టర్ నోరి దత్తాత్రేయుడు భేటీ

**హైదరాబాద్ :** ప్రముఖ అంకాలజిస్టు, పద్మశ్రీ డాక్టర్ నోరి దత్తాత్రే యుడు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఆదివారం జూబ్లిహిల్స్ లోని సీఎం నివాసంలో కలిశారు. విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్రం లో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి ప్రభు త్వానికి అన్ని విధాలుగా సహకరించేందు కు సిద్ధంగా ఉన్నామని సీఎంకు తెలిపారు. ? ఈ సందర్భంగా డాక్టర్ నోరి సీఎం రేవంత్రెడ్డి సన్మానించారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకెళ్లాల్సిందే!.

**గత సర్కార్ హేయమైన చర్యలకు పాల్పడింది**

**నిష్పక్షపాతంగా సిట్ విచారణ జరపాలి**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో పాలుపంచుకున్న ఏ ఒక్కరినీ కూడా వదలిపెట్టకూడదని, నీచమైన చర్యకు ఒడిగట్టిన వాళ్లందరు జైలుకు వెళ్లాల్సిందేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్లో ఆదివారం మీడియాతో మాట్లాడారు. చరిత్రలో ఎక్కడా ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ అత్యంత నీచమైన, హేయమైన తీరులో ఫోన్ ట్యాపింగ్కు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడమే కాకుండా, ఆనాడు కొంతమంది సినీతారల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసి నానా ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఎంతమంది ఫోన్లు ట్యాప్ చేశారో వాటన్నింటి వివరాలను బహిర్గతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సిట్ అధికారులను కోరుతున్నానన్నారు. వ్యక్తుల ప్రైవసీనిభంగం చేసి, బహిర్గతం చేసిన వ్యక్తులంతా విచారణకు హాజరు కావాల్సిందే. దేశ చరిత్రలోనే ఫోన్ ట్యాపింగ్ వంటి అతి పెద్దనేరం చేసిన కేసీఆర్, కేటీఆర్ లు జైలుకు వెళ్లాల్సిందేనని పీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయం లేనిదే ఆనాడు ప్రభాకర్ రావు లొ ట్యాపింగ్కు పాల్పడి ఉండకపోవచ్చన్నారు. ఒక రిటైర్డ్ అధికారిని తీసుకొచ్చి అందలం ఎక్కించారన్నారు. అలా అందలం ఎక్కించడమే కాకుండా ఆయనను పెట్టకూడని చోటపెట్టి కక్ష తీర్చుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సజావుగా సాగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ నేరం నుండి నేరస్థులు తప్పించుకోకుండా సిట్ నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు.

# రాష్ట్రానికి ఏకైక రక్ష బీజేపీనే

మొదటి పేజీ తరువాయి





విఫలమయ్యారవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మేలు జరగాలంటే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో కాషాయజెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్రంలో మోడీ పాలనకు 11ఏళ్లు, తాను ఎంపీగా ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్లోని ఇంపీరియల్ గార్డెన్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభుడు ఈటల రాజేందర్ ఆదివారం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప సభలో కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన తెలంగాణ నేడు అప్పులపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి, దోపిడీ, కుంభకోణాలతో, అహంకారంతో, కుటుంబ పాలనతో తెలంగాణను ఎవరు.. ఎలా దెబ్బతీశారో అంతా చూశామన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీ పాలన సాగించిం దని దుయ్యబట్టారు. అయితే కేసీఆర్ను వద్దనుకొని సోనియా మాటలను, ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేస్తే ఏడాదిన్నర పాలనలో సీఎం రేవంత్రెడ్డి ప్రజల నమ్మకాన్ని ఎలా వమ్ము చేస్తున్నారో కూడా చూస్తున్నామ న్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితు లకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చాక వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. యూపీఏ హయాంలో పాకిస్తాన్ ఆడిందే ఆటగా ఉ ండేదని, ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా పాక్ దేశాన్ని అంతలాకుతలం చేసిం దన్నారు. నాడు లుంబినీ పార్క్, గోకుల్ చాట్, దిలుషుక్ నగర్లో బాంబు పేలుళ్లు జరిగాయన్నారు. మోడీపాలనలో దేశంలో ఎక్కడా కూడా ఉగ్రవాద చర్యలు చోటుచేసుకోలేద న్నారు. గతంలో ఏదైనా ఉగ్ర దాడి జరిగితే క్యాండిల్ లైట్లతో ర్యాలీ తీసేవాళ్లమని కానీ ఇప్పుడు హైదరాబాద్లో తయారైన బ్రహ్మోస్తో ఎదురు దాడి చేస్తామని పాకిస్తాన్కు తెలియజేశామన్నారు.

### మోడీ పాలనలో సబ్కా వికాస్..: డీకే అరుణ

ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో వికసిస్తోందని ఆ పార్టీ జాతీయ ఉ పాధ్యక్షురాలు, ఎంపీ డీకే. అరుణ అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రధాని కృషి చేస్తున్నారని కొనియాడారు. పదకొండేళ్ల మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ప్రతీ జిల్లాలో వికసిత్ సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ కులగణన చేసే ఘనత మోడీకి దక్కుతుందన్నారు. అదేవిధంగా.. మాజీ గవర్నర్ విద్యాసాగర్రా రావు మాట్లాడుతూ ప్రధానినరేంద్రమోడీ అవతార పురుషుడని కొనియాడారు.

బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్పంతో మోడీ పని చేస్తున్నారన్నారు. 2045 వికసిత భారత్ కోసం ఎలా పని చేయాలో అందరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు మాట్లాడుతూ.. దేశాన్ని ప్రధాని మోదీ 11 ఏళ్లుగా ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఎంఐఎం నుంచి హైదరాబాద్ విముక్తి కావాలంటే రాబోయే ఎన్నికల్లో జీహెచ్ఎంసీని కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు హరీష్, రామారావు పటేల్, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ ఖానుక నర్మద, నేతలు విక్రమ్ రెడ్డి, బుద్ది శ్రీనివాస్. ఖానుక మల్లికార్జున, ఏనుగు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ మల్లా రెడ్డి, డాక్టర్ మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నాడు.

### ఉద్యమకారుల ఆకాంక్షలకు విరుద్ధంగా రేవంత్ పాలన: ఈటల

తెలంగాణ ఏర్పాటు కోసం ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, కానీ ఉద్యమకారుల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమవుతోందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి కేసులపై దర్యాప్తును కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం 2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకుసాగుతోందని... ఈ యాత్రలో భాగంగా పీఎం-కిసాన్, ఉజ్వల యోజన వంటి పథకాలు పేదలకు, రైతులకు, మహిళలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణాలో బీజేపీ బలపడుతోందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ల అవినీతి, అసమర్థ పాలనకు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. స్కాములకు నిదర్శనం కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ చరిత్రంత అవినీతి చరిత్ర అని ఈటల దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మాగమైన ఆలోచనకు హైడ్రా, మూసి ప్రక్షాళన పరాకాష్ట అని స్పష్టం చేశారు. హైడ్రా, మూసీ ప్రభుత్వ చర్యలపై మల్కాజిగిరి ప్రజలు తిరగబడ్డారని చెప్పారు. రానున్న రోజుల్లో మల్కాజిగిరి రెండు పార్లమెంట్ నియోజకవర్గాలుగా అవుతుదందని, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో మల్కాజిగిరి కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు.



# ప్రభుత్వానికి ఆదాయం రాబట్టండి

**నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచండి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ భేటీ**

రాష్ట్రంలో నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. రెవెన్యూ తీసుకొచ్చే శాఖలపై సీరియస్ గా దృష్టిపె ట్టాలని ఆదేశించారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్లతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని గుర్తు చేశారు. సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు ఉ త్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమవేశం నిర్వహించారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయని, బడ్జెట్ ను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానం సమానంగా పంచాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉ న్న మేజర్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూచించారు.

### అవసరాల మేరకు ఖర్చుచేయాలి

రాష్ట్రం అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చుచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ఖర్చులను కూడా రేషనలైజేషన్ చేసుకుని ప్రయారిటీల ఆధారంగా స్టేట్ రియలిస్టిక్ గా, ముందుకెళ్లాలన్నారు. స్టేట్ లాజికల్ గా ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజాసం క్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలని ఆయన కోరారు. రేషనలై కేషన్ మేరకు పనులను పూర్తి చేయాలని, స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్రయారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళుతుందని అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ శాఖల ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

# నవవరుడి హత్య

**పెళ్లయిన నెలకే సర్వేయర్ తేజేశ్వర్ మర్డర్**

**భార్య, అత్త హత్య చేయించారంటూ**

**బాధిత కుటుంబం ఆరోపణ**

**దుండగులకు సుపారీ ఇచ్చి**

**చంపించారన్న మృతుడి సోదరుడు**

**బ్యాంక్ మేనేజర్తో వివాహేతర**

**సంబంధమే కారణమా?**

**జోగులాంబ గద్వాల జిల్లాలో ఘటన**



జోగులాంబ గద్వాల జిల్లాకేంద్రానికి చెందిన లైసెన్స్ సర్వేయర్ తేజేశ్వర్ పెళ్లయిన నెల రోజులకి హత్యకు గుదికావడం కలకలం రేపుతు న్నది. వివాహితర సంబంధంపై నిలదీసినందుకే భార్య అతతోపాటు కర్నూల్ కు చెందిన ఓ బ్యాంక్ మేనేజర్ కలిసి ఈ హత్య చేశాడనే అనుమానం వ్యక్తమవుతున్నది తేజేశ్వర్ కుటుం బసభ్యులు పోలీసులదు వేసిన పిన్నాడు. అతని సోదరుడు. మీడియాకు తెలిసిన వివరాల ప్రకారం

**పెద్దవాళ్లు వద్దన్నా..**

తేదేశ్వర్‌కు కర్నూలు పట్టణం కల్లూరుకు చెందిన ఐశ్వర్యతో పెద్దలు పెళ్లి కడ అయితే ఆ తర్వాడ ఐశ్వర్య తల్లికి వివాహేతర సంబంధాలు న్నామని తేజేశ్వర్ కుటుంబ సభ్యులు ఆ పెళ్లిని క్యాన్సల్ చేశారు. తేజేశ్వర్, ఐశ్వర్య వేరే వ్యక్తుల తో వివాహం చేసుకోవ చ్చని అగ్రిమెంట్ రాసుకు న్నారు అంతే ఆ తర్వాత కూడా తేజేశ్వర్, ఐశ్వర్య మధ్య ఫోన్ సంభాషణలు కొన సాగాయి ఆనంత రం తేజేశ్వర్, ఐశ్వర్యలు ఎవరికీ తెలి యకుండు పల్లి దగ్గర ప్రేమ వివాహం చేసుకున్నారు.

### వివాహేతర సంబంధంపై మందలించినందుకు..

ఐశ్వర్య తల్లి సుజాత కర్నూలు జిల్లా కేంద్రంలోని ఒక బ్యాంకులో అటెండర్ గా పని చేస్తున్నదిమే గో ఆమెను వివాహేతర సంబంధం ఉన్నది అయితే తన భార్యకు సైతం బ్యాండుమేర్ తో వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న లించాడు. దీంతో ఇశ్వర తన తల్లి సుజాత, బ్యాండు మేసేర్ తో కలిసి ఈ విషయమై చర్చించింది కలిసి ఒక పరయం ప్రకారం . ముగ్గురూ చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### సర్వే పేరుతో పిలిచి హత్య

ఒక పొలం సర్వే చేయాలిఈ నెల 17న ముగ్గురు వ్యక్తులు కాదులో తేజేశ్వర్ 'ను ఎక్కించుకొని బయటకు తీసుకెళ్లారు. ఆ తర్వాత తేదేశ్వర్ కనిపించి కుంచాపోయాడు. ఎక్కడ వెతికినా ఆచూరీ దొరక్కపో వడం, ఫోన్ కూడా పనిచేయకపోవడంతో కుటుంబర భ్యులు గద్వాల పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిక్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు దేపట్టారు. అయితే ఏపీలోని మంద్యాల జిల్లా శివారులోని పాణ్యం దగ్గర పిన్నాపురం చెరువు వద్ద ఒక మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం సర్వేయర్ తేజేశ్వర్ దిగా గుర్తించారు. కర్నూలు ప్రభుత్వ అస్పతిలో పోస్ట్ మార్టం చేసి మృతదేహాన్ని కర్నూల్ త్రీటౌన్ పోలీసులు గన్నాలకు పంపించారు. కాగా భార్య అత్త సుజాత, బ్యాంక్ మేనేంట్ కలిగి సుపారీ ఇచ్చి స్వయర్ తేజేశ్వర్ హత్య చేయించి ఉంటారని అనుమాపిస్తున్నారు.

### పోలీసుల అదుపులో భార్య, అత్త

పెళ్లయిన నెల రోజుల్లోపే తేజేశ్వర్ హత్యమగుత కావడం పట్టలు ప్రజలు సభ్యులు జీర్ణించుకోలే మనసుతున్నారు. ఈ మస్టర్ పై జిల్లా కోట శ్రీనివాస్ రావు స్పెషల్ ఫోకస్ పెట్టారు అన్ని రకాలుగా విచారణ చేపట్టాలని పోలీసుగాన్ని ఆదేశించాలి. బాగా, భార్య తల్లి యువాడను పోలీసులు అదుపులోకి ఐశ్వర జరుపుతున్నట్లు తెలిసింది హత్యకు ఎవరేవరు సహకరించారు? ఎంత సుపారీ ఇచ్చాడు?. అనే కోణంలో రాష్ట్ర తెలిపూ వివరాలు కొన్ని రోజుల్లో వెల్లడించే అవకాశముంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 23 జూన్ 2025




# మూడున్నరేళ్లలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**సాచురేషన్ పద్ధతిలో పూర్తిచేస్తాం**

**ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న పేదల జాబితా ఇవ్వండి**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతున్నాం**

**హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం**

**9 రోజుల్లో రైతుల ఖాతాలో రూ.9వేల కోట్లు**

**కరీంనగర్ పర్యటనలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం**

**కరీంనగర్ :** వచ్చే మూడున్నరేళ్లలో సాచురేషన్ పద్ధతిలో రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. ఎవరూ దిగులుపడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వస్తాయని భరోసా ఇచ్చారు. అందరి సహకారంతో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నదన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్ట రేట్లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గత పాలకులు అమలుచేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గత ఏడాదిన్నర కాలంగా ఒక్కొక్కటిగా అమలు చేసున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులను సరిచేస్తూ ఆర్థిక పరిస్థితిని చక్కది దుతున్నామని పేర్కొన్నారు. అదికారులు. ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రజలకు మేలైన పాలన అందించాలని, అవినీ తికి ఆస్కారం లేకుండా చూడాలన్నారు. జులై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరం మేర మాత్రమే యూరియా వాడేలా రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన విద్యను అందాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను అక్కడి నుంచి వెంటనే తరలించాలని సూచించారు. వర్షాకా లంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ కొనసాగిం చొద్దని ఆదేశించారు.

**పేదలందరికీ ఇళ్లు: శ్రీధర్ బాబు**

ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను ఆయా జిల్లాల కలెక్టర్లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీల ద్వారా స్క్రూటినీ చేయించి. అర్హులైన వారికి తప్పనిసరిగా ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 9 రోజుల వ్యవధిలో 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్, హార్టికల్చర్ పంటల సాగును ప్రోత్స హించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో ఒక్క గుంట భూమి కూడా బీడు లేకుండా సాగు చేయాలని సూచించారు.

# విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు!

**ట్రైబల్ కమ్యూనిటీస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నెనవత్ నాయక్ ఫిర్యాదు**

**విచారణ జరుపుతామన్న రాయదుర్గం పోలీసులు**

**రెట్రో ప్రీ రిలీజ్ వేడుకల్లో విజయ్ దేవరకొండ వ్యాఖ్యలపై దుమారం**



**హైదరాబాద్ :** యువ నటుడు విజయ్ దేవరకొండ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఆయన పై రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. ఈ విషయాన్ని స్థానిక పోలీసులు ఆదివారం ధ్రువీకరించారు. వివరాల్లోకి వెళితే.. పహల్గాం లో జరిగిన తాజా ఉగ్రవాద దాడిని 500 సంవ త్సరాల క్రితం జరిగిన తెగల మధ్య ఘ-ర్షణలతో పోలుస్తూ.. విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్య లు తీవ్ర దుమారం రేపాయి. తాజాగా ఫిర్యాదు మేరకు జూన్ 17న ఎస్సీ, ఎస్టీ చట్టం కింద విజయ్ దేవరకొండపై కేసు నమోదు చేశారు. అయితే, ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్సీ, ఎసీచటం ఎస్టీ కింద కేసు నమోదు చేశామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ రాష్ట్ర అధ్యక్షుడు నెనవర్ అశోక్ కుమార్ నాయక్ (అశోక్ రాథోడ్) ఫిర్యాదు చేశారు. సూర్య నటించిన రెట్రో చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకలో నటుడు చేసిన వ్యాఖ్యలు ఆదివాసీ సమాజాల భావాలను దెబ్బతీశాయని, తీవ్రమైన అవమానం కలిగిం చాయని ఆయన ఆరోపించారు. ఆదివాసులను పాకిస్థానీ ఉగ్రవాదులతో పోల్చడం జాతి వివక్ష ఉందని రాథోడ్ అన్నారు.

**దుమారం చేసుతున్న విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు**

ఇటీవల జరిగిన రెట్రో సినిమా ప్రీ-రిలీజ్ వేడుకల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు ఆదివాసీలను, గిరిజనులను అవమానించేలా ఉన్నాయని పలు గిరిజన సంఘాలు, ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ దేవరకొండపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో పాటు పలు చోట్ల పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు రాయదుర్గం పోలీసులు విజయ్ దేవరకొండపై లేసు నమోదు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. హీరో చేసిన వ్యాఖ్యలపై విచారణ జరుపుతున్నామని తెలిపాడు. ఈ వివాదం ప్రస్తుతం బాలీవుడ్లో చర్చనీయాంశంగా మారింది.

**విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలివీ..**

తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విజయ్ దేవర కొండ చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి తెరలే పాయి. ఈ కార్యక్రమంలో ఆయన పహల్గాం ఉగ్రదాడిని అండిస్తూ కొన్ని వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదు. అక్కడ ప్రజులకు విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వంపై వాళ్లే ఎటాక్ చేస్తారు" అని ఆయన అన్నారు. ఆ సందర్భంలోనే, "కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే.. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా, పని లేకుండా

కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల్లో "500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ బుద్ధి లేకుండా, పని లేకుండా కొట్టుకున్నట్లు" అనే పదజాలం పైనే ప్రధానంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మాటలు ఆదివాసీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, వారిని అమర్యాదగా చిత్రీకరించేలా ఉన్నాయ ని గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి.

# రాబోయే మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు

**ఆగస్టు 15 నాటికి భూభారతి ద్వా రైతులకు స్వాతంత్రం కల్పిస్తాం**

**రెవిన్యూ, గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




**నకిరేకల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ గృ హ నిర్మాణ, సమాచార పౌర సం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ని యోజకవర్గానికి 3,500 ఇండ్లు చొ ప్పున రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తం గా 20 లక్షల ఇంది రమ్మ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. భూభారతి అమలులో భాగంగా, రా ష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవె న్యూ సదస్సులలో 8 లక్షల60,000 దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వా టిని పరిష్కరించి రైతులకు స్వతం త్రాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు.ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా నకిరేకల్ ని యోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడి యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని, లబ్ధిదారులు 400, 600 చదరపు అడుగులో ఇల్లు నిర్మించు కోవాలని సూచించారు. గతంలో చే పట్టి మొండిగోడలు దర్శనమిస్తున్న ఇళ్లకు పారదర్శకంగా లబ్ధిదారుల ను ఎంపిక చేయాలని జిల్లా కలె క్ట ర్లను ఆదేశించారు. భూభారతి చ ట్టం భూములున్న ఆసాములకు చుట్టమయిందని, భూభారతిపై ని ర్వహించిన రెవెన్యూ సదస్సులో రా ష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల అరవై వేల దరఖాస్తులు వచ్చాయని గుర్తు చేశారు. రాబోయే వారం రోజుల్లో వీటన్నిటిని కంప్యూటరైజ్ చేసి న్యాయమైన సమస్యలన్నింటిని ఆగస్టు 15లోగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. భూభారతి ద్వారా పూర్తి ప్ర క్షాళన చేసి రైతులకు న్యాయం చే స్తామని, ఆగస్టు 15 నాటికి రైతుల కు భూముల విషయంలో స్వాతం త్రం కల్పిస్తామని వెల్లడించారు. రా ష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి ప్రజాపాల న ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమా నికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎ ల్పిజి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కిం ద పరిమితిని 10 లక్షల కు పెంచామని చెప్పారు. ఉగాది నుండి సన్నబియ్యాన్ని పం పి ణీ చేస్తున్నామని, సంవత్సరంలోపే 60000 మందికి ఉ ద్యోగాలు ఇచ్చా మన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, రైతు భరోసా ఇచ్చిన ఘన త తమదని, ఎకరాకు 12వేలు రై తుభరోసా పెంచామని, తొమ్మిది రో జుల్లో 9000 కోట్ల రూపాయలు రై తుల ఖాతాలలో జమయ్యాయని వివరించారు. శాంతిభద్రతలు కా పాడడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని,నల్గొండ జిల్లాలోని ఇరిగేష న్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం ప ట్టించుకోలేదని విమర్శించారు. ఎస్ ఎల్ బిసిని చేపట్టలేదని, ప్రజలు గ త ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వాని కి తేడాను గమనించాలని కోరారు. భద్రాచలంలోని రాముల వారి గుడి కి వంద ఓట్లు ఇస్తామని గత ప్రభు త్వం 100 పైసలు కూడా ఇవ్వలేద ని గుర్తు చేశారు.

తమ ప్రభుత్వం 85 నుండి 90 కోట్ల రూపాయలు ఇచ్చామని, నకిరేకల్ శాసనసభ్యులు కోరిన విధంగా వా రం రోజుల్లో రామన్న పేట , నకిరే కల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి తెచ్చిన ఘన త ప్రభుత్వానిదని కొనియాడారు.

అధికార యంత్రాంగం ప్రజా సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచే యాలని సూచించారు. రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, అవసరమైతే ని బంధనలు సడలించాలని కోరారు. ప్రతి పేదవాడికి ఇల్లు రావాలని ఆ కాక్షించారు. ప్రజా ప్రతినిధులు ఎ ల్లప్పుడూ ప్రజల్లోనే ఉండాలని, సన్న బియ్యం,రైతు భరోసా, భీమా అన్నింటిపట్ల ప్రజల్లో సంతోషం వ్య క్తమవుతోందని చెప్పారు. రాష్ట్ర ప్ర భుత్వం అమలుచేస్తున్న పథకాల ను విజయవంతం చేయాలని కోరా రు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యుల వేముల వీ రేశం మాట్లాడుతూ రామన్నపేట, నకిరేకల్ మండలాలకు తహసిల్దార్ కార్యాలయాల భవనాలు మంజూ రు చేయాలని, కట్టంగూర్ లో ప్రభు త్వ భూమి సమస్యను పరిష్కరిం చాలని కోరారు.భువనగిరి పార్లమెం ట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదని విమర్శించా రు. అను నిత్యం తమ ప్రభుత్వం ప్రజల్లో ఉంటూ ప్రజా పాలనకు అ ర్థం చెబుతున్నది ప్రజా ప్రభుత్వమే నని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లా డుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠా వో కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తు న్నదని పేర్కొన్నారు. పేదరికం తొల గించేందుకు భూ భారతి వచ్చింద ని, భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన అన్ని దరఖాస్తులు ఆగస్టు 15 లోగా పరిష్కరిస్తామని తెలిపా రు. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభు త్వం సన్న బియ్యం ఇస్తున్నదని పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జా బితా తయారు చేసామని, ఎలాంటి రాజకీయ జోక్యం లేదని, ఇండ్లు వ చ్చిన లబ్దిదారులు 30 రోజుల్లో ఇం డ్లు మొదలు పెట్టాలని సూచించా రు. నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తామని, మండ ల స్థాయిలో స్టీల్, సిమెంట్ తదిత రాలకు ధరల నియంత్రణ కమిటీ వేశామని చెప్పారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాస నమండలి సభ్యులు శంకర్ నాయ క్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యు లు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అని ల్ కుమార్ రెడ్డి ,మందుల సామేలు, శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, యాదాద్రి భు వనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చా ర్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ ని ర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండలాల అధికారులు,ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై మోడీ చెప్పిందే బీజేపీ విధానం

**కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని ప్రధానే చెప్పారు**

**రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్లు నాణేనికి బొమ్మాబొరుసువంటివి**

**సీబీఐ విచారణ జరపాలని రాహుల్గాంధీ చెప్పిన మాటలేమైనయ్?**

**కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ :** కాళేశ్వరం ప్రాజెక్టు విష యంలో బీజేపీపై విషప్రచారం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మండి పడ్డారు. మా స్టాండ్ వెరీ క్లియర్. ప్రధాని మోడీ చెప్పిన మాటలే బీజేపీ విధానం. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని సాక్షాత్తు ప్రధాని చెప్పారు. సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్. ఇందులో మరోమాటకు తావులేదు అని బండి సంజయ్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలన్న రాహుల్ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేలకోట్ల ప్రాజెక్టును

రూ.1.2 లక్షకోట్ల అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందన్నారు. ఆదివారం ఉ దయం కరీంనగర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిం దని, బీఆర్ఎస్ఈ కుమ్మక్కైందని కొంతమంది విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరపాలన్నదే బీజేపీ విధానం. అంతేతప్ప ఊసరవెల్లి మాదిరిగా విధానాలు మార్చుకునే పార్టీ బిజేపీ కానే కాదన్నారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. ఇప్పుడు తాను కేంద్రమంత్రిని అయినా తన స్టాండ్ మారుతుందా? బీజేపీ స్టాండే తన స్టాండ్, కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ కు భిన్నంగా తన పార్టీ నాయకులు ఎవరూ మాట్లాడినా తప్పే వాళ్ల విషయం హైకమాండ్ చూసుకుంటందన్నారు. కాళేశ్వరం ముమ్మాటికీ పూర్తిగా అవినీతిమయమైన ప్రాజెక్టు. 38 వేల కోట్ల ప్రాజెక్టును 1.2 లక్షల కోట్ల అంచనాలు పెంచి కేసీఆర్ దోచుకున్నది. ముమ్మాటికీ నిజం. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇగ కేసీఆర్ కుటుంబం ఏ స్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసు కోవచ్చన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమని, కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని, గత ఎన్నికల్లో కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పారు కదా? కాంగ్రెస్సే ఇప్పుడు అధికారంలో ఉంది కదా? మరి సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదని, సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచా రణపై మాకు నమ్మకం లేదని, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే ప్రధాన డిమాండ్ అన్నారు. కేసీఆర్కు రేవంత్ రెడ్డి రక్షణ కవచంగా మారారని, అందుకే కేసీఆర్ పై ఎన్ని అవినీతి ఆరోపణలున్నా, కేసులు పెట్టినా ఆయనను మాత్రం అరెస్ట్ చేయ కుండా కాపాడుతున్నారు. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్ ను మార్చి 88 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఏటీఎంలా వాడుకున్నా రన్నారు.కేసీఆర్ కుటుంబం తమ కంటే తోపు ఎవరూ లేరన్నట్లు మాట్లాడుతున్నారని, ఇగ కేసీఆర్ అయితే తనకు తానే పెద్ద ఇంజనీర్ పెద్ద డాక్టర్ కర్ అని పదేపదే చెప్పుకున్నాడని, కరోనా వస్తే పారాసిట మాల్ వేసుకుంటే చాలని చెప్పిండు కదా అని తుపాకీ రాముడి టోపీ పెట్టుకుని చేతిలో కట్టె పట్టుకుని పెద్ద ఇంజనీర్ లెక్క ఫోజులు కొట్టిండు కదా అసలు కేసీఆర్ పాలనలో మంత్రులకు విలువందా అని అన్నారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫా రుసులతో కాళేశ్వరం కట్టారని బీఆర్ఎస్ చెబుతుంటే ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదని, తుమ్మల నాగేశ్వ రరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు. కదా? వాస్తవాలు ఆధా రాలతోసహా ప్రజల ముందుంచాలని కోరుతున్నారు. కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేందని, రూ.లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముందని, కాళేశ్వరంవల్ల భూగర్భజలాలు పెరిగాయన్నారు. కాల్వలు నిండా యని చెప్పడం పచ్చి అబద్ధమని, కాళేశ్వరంలో నీళ్లు లేక పోయినా ఈ సీజన్లో రికార్డుస్థాయిలో పంట దిగుబడి వచ్చింది కదా? మరి దీనికేం సమాధానం చెబుతారని, వానలు పడి కాలువలు, చెరువులు నిండితే కాళేశ్వరం ను అవన్ని నిండి నట్లు ఫోజులు కొట్టిన దుర్మార్గులు వీఆర్ఎస్ నేతలు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు డ్రామా అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం. సాగాలన్నదే బీజేపీ అభిమతమని, కేసీఆర్ కు నోటీసులు ఒట్టి డ్రామా అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం లేదని,తామకు అధికారం ఉంటే ఈపాటికే కేసీఆర్ను. అవినీతిపరులను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లమని, రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా కేంద్రమే నేరుగా సీబీఐతో వి విచారణ చేయించే అవకాశముంటే కాళేశ్వరం, ఫోన్ ట్యా పింగ్ వ్యవహారంలో ఈపాటికే వాళ్లను బొక్కలో వేసే, వాళ్లమన్నారు.

# ఇరాన్‌పై అమెరికా భీకరదాడి

**ఆపరేషన్ మిడ్నైట్ హ్యామర్ పేరిట విధ్వంసం**
**125 వార్జెట్లు..14 బంకర్ బస్టర్ బాంబులు..**
**30 తోమహాక్ క్షిపణులు.. 7 బి-2**
**బాంబర్లతో ఏకకాలంలో దాడి**
**మూడు ఇరాన్ కీలక అణు స్థావరాలు ధ్వంసం**
**18 గం.ల ఏకథాటి ప్రయాణం 25 నిమిషాల్లో**
**ఆపరేషన్ సంపూర్ణం**
**ండు వారాలు గడువంటూ రెండ్రోజుల్లోనే వార్లోకి**
**అమెరికాలో హైఅలర్ట్.. నగరాల్లో భద్రత పెంపు**
**గ్లోబల్ విమానాల దారి మళ్లింపు, మిడిలీస్టు దూరం**
**ఉద్రిక్తతలను తగ్గించండి.. శాంతి నెలకొల్పండి**
**ఇరాన్ అధ్యక్షుడితో టచ్లోకి ప్రధాని మోడీ**
**అమెరికా దాడికి రష్యా.చైనా, సౌదీల బండన**



**వాషింగ్టన్/టెల్ అవివ్/ టెహ్రాన్:** యావత్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నట్టుగా, ఇరాన్ అణు కార్యక్రమానికి చెక్ పెడుతున్నట్టుగా ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా ఆదివారం తెల్లవారుజామున భీకరదాడులు చేసింది. ఆపరేషన్ మిడ్నైట్ హ్యామర్ లో భాగంగా అమెరికాలోని మిస్సోరి నుంచి 125 యుద్ధ విమానాలతో, బంకర్ బస్టర్ బాంబులతో ఆరంభించిన ఈ భీకరదాడులు ఇరాన్ గడ్డపై 25 నిముషాల్లోనే పూర్తి కావడం విశేషం. అయితే ఇంతపెద్ద ఆపరేషన్ జరిగినప్పటికీ ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ అమెరికా యుద్ధ విమానాలను, క్షిపణులను అడ్డుకోలేకపోవడం గమనార్హం. ఈ మొత్తం ఆపరేషన్లో 14 బంకర్-బస్టర్ బాంబులు, రెండు డజన్లకు పైగా టోమాహాక్ క్షిపణులు, 125కు పైగా మిలటరీ యుద్ధ విమానాలు పాలుపంచుకున్నాయి. వీటిలో ఏడు సిల్ట్ బి-2 బాంబర్లుకూడా ఉన్నాయి. ఇరాన్పైకి అమెరికా ఇంత పెద్దఎత్తున దాడి చేయడం ఇదే మొదటిసారి. అమెరికాలోని మిస్సోరిలో వైమానిక స్థావరం నుంచి చెరి ఇద్దరు సిబ్బందితో కూడిన ఏడు బి-2 స్పిరిట్ బాంబర్లతో కూడిన ప్రధానంగా దాడి చేసే బృందం మార్గ మధ్యంలో ఇంధనాన్ని నింపుకుంటూ తూర్పు దిశగా సాగుతూ 18 గంటలు ప్రయాణించింది. బృందంలో ఒక భాగం శత్రువును ఏమారు-స్తున్నట్టుగా పశ్చిమ దిశగా ప్రయాణించి పసిఫిక్ ద్వీపం గోమ్కు చేరుకుంది. ఈ ఏమార్చే కార్యక్రమం భారత్ కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం నుంచి శని, ఆదివారాల అర్ధరాత్రి సంధికాలంలో జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాదాపు 12.30 గంటలకు ఇరాన్ లోని ఇస్ఫహన్ అణు కేంద్రం వద్ద కీలకమైన లక్ష్యాలపైకి భూమి ఉపరితలంపై దాడి చేసే రెండు డజన్లకు పైగా టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులను ఒక అమెరికా జలాంతర్గామి ప్రయోగించింది. ఇరాన్లో ఫోర్డో అణు కేంద్రంపైకి ఇరాన్ కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 2.10 గంటలకు అంటే భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4.10 గంటలకు కీలకమైన బి-2 బాంబర్ రెండు పెద్ద బంకర్-బస్టర్ బాంబులను ప్రయోగించింది. ఆ తర్వాత 25 నిమిషాల్లో మిగిలిన రెండు అణు కేంద్రాలు నాటంజ్, ఇస్ఫహన్ అణు కేంద్రాలపైన దాడులు జరిగాయి. ఈ మొత్తం ఆపరేషన్కు ముక్తాయింపు అన్నట్టుగా ఇస్ఫహాన్పైకి టోమాహాక్ క్షిపణి దాడి చేసింది. ఒక్కొక్కటి దాదాపు 19,608 కేజీల బరువున్న డజనుకు పైగా అతి పెద్ద ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబులను ఫోర్డో, నాటంజ్ కేంద్రాలపైకి బాంబర్లు జారవిడిచాయి. తెల్లవారుజామున 4.35 గంటల సమయానికి ఇరాన్ గగనతలం నుంచి బాంబర్లు నిష్క్రమించాయి. వెనక్కి తిరిగి వచ్చాయి.

**మూడు అణు కేంద్రాలపై దాడి : ట్రంప్**

ఇరాన్లో ఫోర్డో, నటాంజ్, ఎస్పహన్ మూడు అణు కేంద్రాలపై దాడులను అమెరికా విజయవంతంగా పూర్తి చేసినట్టు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ చేసిన పోస్టులో ఇరాన్లో మూడు అణు కేంద్రాలపై మా విజయవంతమైన దాడిని పూర్తి చేశాం. అన్ని విమానాలు ప్రస్తుతం ఇరాన్ గగనతలం వెలుపల ఉన్నాయి. కీలకమైన ఫోర్డో కేంద్రంపై పెద్ద ఎత్తున బాంబులతో దాడులు చేశాం అన్ని విమానాలు సురక్షితంగా తిరుగు ముఖం పట్టాయి. మన ఘనత వహించిన అమెరికా యోదులకు అభి నందనలు. ప్రపంచంలో మరే ఇతర మిలిటరీ కూడా ఇలాంటి పని చేయలేదు. శాంతికి సమయం ఆసన్నమైంది! ఈ విషయంపై దృష్టి పెట్టిన మీకు ధన్యవాదాలు అని ట్రంప్ తెలిపారు. ఇరాన్లో అత్యంత విజయవంతమైన మిలటరీ ఆపరేషన్ గురించి శ్వేతసౌధం నుంచి రాత్రి 10 గంటలకు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తానని ఆయన ప్రకటించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు, ఇజ్రాయెల్కు. యావత్ ప్రపంచానికి ఇది ఒక చరిత్రాత్మకమైన సమయం. ఈ యుద్ధానికి ముగింపు అంగీకరించి తీరాలి. ధన్యవాదాలు అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇరాన్లో అణు కేంద్రాలపై దాడులు చేప ట్టిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ ప్రధాని బీబీ(బెంజమిన్) నెతన్యాహుకు ధన్యవాదాలు. అభినందనలు తెలుపుకుంటున్నాను. గతంలో మరే ఇతర బృందం చేయని విధంగా మేం ఒక బృందంగా పనిచేశాం. ఇజ్రాయెల్కు ఈ భయానకమైన ముప్పును తొలగించడానికి మేం చాలా దూరం వెళ్లాం. ఈ సందర్భంగా అద్భుతంగా పనిచేసిన ఇజ్రాయెల్ మిలటరీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ట్రంప్ అన్నారు. ఇరాన్ గురించి మాట్లాడుతూ ఇది ఎంతోకాలం కొనసాగదు. ఇరాన్కు శాంతి లేదా విషా దం మాత్రమే ఉండాలి. గడచిన ఎనిమిది రోజుల్లో అనుకున్నదాని కన్నా మించినదానికి సాక్షిగా నిలిచాం. మరిన్ని లక్ష్యాలు(దాడి చేయడానికి) మిగిలిపోయాయని గుర్తించుకోండి. నేటిరాత్రి వారికి అత్యంత దుర్భరమైన, ప్రాణాంతకమైన రాత్రిగా మారింది. కానీ వెంటనే శాంతి నెలకొని పక్షంలో మేం మిగిలిన ఇతర లక్ష్యాలపై వేగంగా, కచ్చితంగా, అత్యంత నైపుణ్యంతో దాడి చేస్తాం అని హెచ్చరించారు. ఇరాన్ అణు శుద్ధి సామర్థ్యాన్ని దెబ్బ కొట్టడం లక్ష్యంగా దాడులు చేసి నట్లు తెలిపారు. అదే సమయంలో ప్రపంచంలో ఉగ్రవాదాన్ని ఉసిగొల్పడంలో ముందుండే దేశం నుంచి అణు ముప్పును ఆపడానికి కూడా దాడులు చేసినట్టు ట్రంప్ చెప్పారు.



# భారీ మూల్యం చెల్లించక తప్పదు

**ట్రంప్.. సిద్ధంగా ఉండు**
**చరిత్రలో నిలిచిపోయే గుణపాఠం చెబుతాం**
**అమెరికా ఆరంభించింది.. మేం ముగిస్తాం**
**ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరిక**
**ఇజ్రాయెల్పై క్షిపణుల వర్షం**



టెహ్రాన్: అణు కేంద్రాలపై దాడికి ప్రతిగా బహ్రెయిన్లో అమెరికా నావికాదళంపై ఇరాన్ క్షిపణులతో దాడి చేస్తుందని ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేని ఆదివారం హెచ్చరించారు. అమెరికా, బ్రిటీష్, జర్మనీ, ఫ్రాన్సు నౌకలను హెర్ముజ్ జలసంధిలోకి అనుమతించేది లేదని ఖమేని ప్రతినిధి హెుస్సెయిన్ షరియత్మదరి తెలిపారు. ఇప్పుడిక మా వంతు వచ్చింది. దాడులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. అమెరికా ఆరంభించిన యుద్ధాన్ని మేం ముగిస్తాం అని మేనిని హెుస్సియన్ ఉటంకించారు. ఇదే విషయమై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇరాన్ శాంతి అవసరాల కోసం ఏర్పాటు చేసిన అణు. ాకేంద్రాలపై అమెరికా మిలటరీ దారుణంగా దాడి చేయడాన్ని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తోంది. దాడులతో ఐక్యరాజ్యసమితి (ఐరాస) చార్టర్లో మౌలిక సూత్రా లను, అంతర్జాతీయ చట్టంలో నియమాలను ఆమె రికా ఉల్లంఘించింది. ఈ ఘోరమైన నేరం తదనం తర ప్రమాదకరమైన పరిణామాలకు యుద్ధపిపాసి, చట్టాలను ఉల్లంఘించే అమెరికా ప్రభుత్వం బాధ్యత వహించాలి అని పేర్కొంది. ఇదే విషయమై ఐరాస భద్రతా మండలిని అత్యవసరంగా సమాదేశ పరచాలని, అంతర్జాతీయ అణు శక్తి ఏజెన్సీ(ఐఏఈఏ) దీనిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేసింది.

# ఉద్రిక్తత తగ్గించుకుని శాంతి నెలకొల్పండి



**ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్ సంభాషణలో మోదీ పిలుపు**

**న్యూఢిల్లీ:** ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా బాంబర్లతో దాడులు జరిపిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్తో ఫోన్లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోడీ ఎక్స్ ద్వారా పంచుకున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పిజెషియాన్తోతో ఫోన్లో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితి వివరంగా చర్చించాము. సైనిక వివాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. ఉద్రిక్తతలను తగ్గించుకుని శాంతిని నెలకొల్పాలని పిలుపునిచ్చాను. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించాలని పోస్టులో మోడీ రాశారు.

# కాళ్ల బేరానికి రావాల్సిందే..

**ఇరాన్‌కు మరో దారిలేదు..**
**యుద్ధం ముగింపునకు ఒప్పుకోవాల్సిందే**
**లేదంటే మరిన్ని భీకర దాడులు**
**తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక**
**శక్తి ప్రదర్శిస్తేనే శాంతి..**
**జయప్రదంగా ట్రంప్ ప్రదర్శన**
**ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు**



వాషింగ్టన్: ఇరాన్ సైనిక, అణు కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో చేరాలా? వద్దా? అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని వైట్ హౌస్ ప్రకటించింది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా డిమాండ్లకు సంబంధించి దౌత్యం కోసం ట్రంప్ ఇప్పటికీ ఒక అవకాశాన్ని చూస్తున్నారని వైట్ హౌస్ తెలిపింది. ట్రంప్ అమెరికాకు ఏది మంచిదో అదిచేస్తారనితాను విశ్వసిస్తున్నానని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. అమెరికా రెండు వారాల గడువు ఇజ్రాయెల్ను గందరగోళంలోకి నెట్టివేసింది. అయితే, ట్రంప్ మాటలకు, చేతలకు పొంతన లేకుండా ఉన్నది. రెండు వారాల గడువంటూనే రెండు రోజుల్లోనే యుద్ధంలోకి దిగడం పట్ల పలువురు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు వారాల గడువు అనే పదాన్ని తన మొదటిసారి పదవీకాలం నుంచి పదే పదే ఉపయోగిస్తున్నారు. అలాగే, గత రెండు నెలల్లో డజను సార్లు రెండు వారాల్లో చర్యలు తీసుకుంటానని ట్రంప్ చెపూ వచ్చారు. రెండు వారాల గడువు అంటూ 2017లో పన్ను సవరణ ప్రణాళికల సమయంలో చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలపై రాబోయే చర్యల కాలపరిమితి విషయంలో కూడా నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ పదే పదే రెండు వారాల్లో అంటూ చెప్పారన్నది. విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. టారిఫ్ రేట్లను నిర్ణయించడానికి రెండు వారాల సమయం. ఉక్రెయిన్ కు నిరంతర సహాయంపై నిర్ణయం తీసుకోవడానికి రెండు వారాలు, చైనాతో వాణిజ్య ఒప్పందం. కుదుర్చుకోవడానికి రెండు వారాల సమయం, ఔషధ కంపెనీలపై సుంకాలను ప్రకటించడానికి రెండు వారాలు, కెనడాతో వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేయడానికి రెండు వారాలు, పుతినన్ను కలిసి యుద్ధాన్ని ముగించడానికి రెండు వారాల సమయం.. ఇరాన్పై దాడి చేయాలా వద్దా అని నిర్ణయించుకోవడానికి రెండు వారాల గడువు.. ఇలా రెండు నెలల కాలంలో డజన్ సార్లు ఇలా చెప్పడంతో ట్రంప్ రెండు వారాల గడువుపై ప్రజల్లో నమ్మకం పోయిందని చెప్పవచ్చు. అయితే, ఇరాన్పై దాడి విషయంలో రెండు వారాల గడువు అనేది రెండు రోజుల్లోనే మారిపోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాలో హై అలర్ట్

**ఇరాన్ ప్రతీకార దాడులకు దిగే ఛాన్స్**




వాషింగ్టన్ : ఇజ్రాయెల్కు మద్దతుగా అమెరికా కూడా యుద్ధంలోకి దిగడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఇక మేం ముగింపు ఇస్తాం అని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో అమెరికాలో పాలకులు హై అలర్ట్ ప్రకటించారు. తమపై దాడులకు దిగిన అమెరికాను విడిచిపెట్టేది లేదంటూ ప్రతిజ్ఞ చేస్తున్న ఇరాన్ తప్పకుండా ప్రతీకార చర్యలకు దిగే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్, వాషింగ్టన్ సహా పలు ప్రధాన నగరాల్లో హై అలర్ట్ ప్రకటించి భద్రతను ముమ్మరం చేసినట్లుగా తెలుస్తోంది. ఇరాన్లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా ఆదివారం ప్రత్యక్ష దాడులకు దిగింది. ప్రతిగా టెహ్రాన్ ఎలాంటి చర్యలకు దిగుతుందనే ఆందోళన అమెరికా అంతటా నెలకొన్నది. ఈ క్రమంలో అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా ప్రార్థనా స్థలాలు, సున్నితమైన ప్రాంతాల్లో నిఘాను పటిష్ఠం చేశారు. వాషింగ్టన్, న్యూయార్క్ సహా పలు నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు న్యూయార్క్ పోలీస్ అధికారులు తెలిపారు. మతపరమైన ప్రదేశాలు, సాంస్కృతిక, దౌత్య ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. అయితే, ఇప్పటివరకు నిర్దిష్టమైన లేదా నమ్మదగిన ఎలాంటి బెదిరింపులు లేవని పోలీసులు పేర్కొంటున్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు మదింపు వేస్తూ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు లాస్ ఏంజిల్స్ మేయర్ కరెన్ బాస్ వెల్లడించారు. మధ్య ప్రాచ్యానికి దూరంగా విమానాలు.. ఇరానియన్ అణు కేంద్రాలపై అమెరికా వైమానిక దాడుల తర్వాత, ఆదివారం నాడు అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు మధ్య ప్రాచ్యంలోని ప్రాంతాల నుంచి విమానాలను మళ్లించాయి. ట్రాకింగ్ ప్లాట్ఫామ్ ఫైట్ రాడార్ 24 నుండి అందిన డేటా ప్రకారం విమాన మార్గాల్లో గణనీయమైన మార్పు కనిపించింది. ఇరానియన్, దాని సమీపంలోని గగనతలాన్ని నివారించడానికి విమానాలు దారి మళ్లించినట్లు తెలుస్తున్నది. ఇరాన్, ఇరాక్, సిరియా, ఇజ్రాయెల్ మీదుగా వాణిజ్య విమాన రాకపోకలు పూర్తిగా లేకపోవడంతో విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నాయి. కాస్పియన్ సముద్రం ద్వారా ఉత్తరం వైపు లేదా ఈజిప్ట్, సౌదీ అరేబియా ద్వారా దక్షిణం వైపు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాయి.

# పాక్ ఇప్పుడేమంటుంది?

**ట్రంప్కు నోబెల్ ఇద్దామా?**
**నిప్పులు చెరిగిన ఎంఐఎం**
**చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ**



హైదరాబాద్ : ఇరాన్తో ఇజ్రాయెల్ కు జరుగు తున్న సంఘర్షణలో అమెరికా నేరుగా జోక్యం చేసుకోవడం, ఇరాన్లోని మూడు కీలక అణు కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్లపై అమెరికా సైన్యం వైమానిక దాడులు చేయడంపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికరమైన వ్యాఖ్య లు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ సిఫారసు చేసిన పాక్ ఇప్పుడేమంటుంది? అంటూ నిలదీశారు. అమెరికా చేసిన తాజా -దాడులకు ట్రంప్కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాక్ కోరుకుంటోందా? అని ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం గత నెలలో ఇండియా-పాక్ మధ్య ఘర్షణలు చెలరేగిన సమయంలో ఉద్రిక్తతల ఉపశమనానికి జోక్యం చేసుకున్న డొనాల్డ్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి తాము సిఫారసు చేస్తామని పాకిస్థాన్ శనివారంనాడు ప్రకటించింది. ఇది జరిగిన కొద్ది గంటలకే అమెరికా నేరుగా ఇరాన్పై దాడులకు దిగిందని చెప్పారు. ట్రంప్ ను నోబెల్ శాంతి బహుమతికి సిఫారసు చేస్తామని ప్రకటించిన కొద్ది గంటలకే అమెరికా దాడులను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా పేర్కొంటూ పాక్ యూటర్న్ డాన్ని ఒవైసీ నిలదీశారు. 'ఇంతటి ఘనకార్యం చేసిన ట్రంప్కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాక్ కోరుకుంటోందా? ఇందుకో సమే వాళ్ల జనరల్ (పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునిర్) ట్రంప్ డిన్నర్ తీసుకున్నారా?' అని ప్రశ్నించారు ఇరాన్ వద్ద ఒక బోగీ నిండా అణ్వాయుధాలు ఉన్నా యని సృష్టించారని, ఇరాక్ విషయంలోనూ ఇదే జరిగిందని, కానీ అది నిరూపణ కాలేదని, లిబియా విషయంలోనూ ఇదే జరిగిందని, అక్కడ కూడా అణ్వాయు రె రుజువు కాలేదని ఒవైసీ అన్నారు.




# ప్రీ-డయాబెటిస్ నయం చేసేందుకు 10 మార్గాలు..

భవిష్యత్తులో టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉందనేందుకు శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరగడమే సంకేతం. ప్రీ- డయాబెటిస్ దశలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి సాధారణం కంటే అధికంగా ఉంటుంది. కానీ, చక్కెర వ్యాధి నిర్ధారణ అయ్యాక ఉన్నంత ఎక్కువగా ఉండదు. ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారం, కుటుంబ చరిత్ర, వయస్సు వంటి అనేక కారణాల వల్ల ఈ సమస్య వస్తుందని తెలిసిందే. డయాబెటిస్ ఒకసారి సోకితే జీవితాంతం పోదని తెలుసు. కానీ, మంచి విషయం ఏంటంటే.. ప్రీ-డయాబెటిస్ లక్షణాలు మీలో ఉంటే దానిని పూర్తిగా నయం చేసేందుకు ఛాన్స్ ఉంది. ఈ కింది 10 సూత్రాలు పాటించడం ద్వారా మీరు చక్కెర వ్యాధి నుంచి తప్పించుకోవచ్చు.

**ప్రీ-డయాబెటిస్‌ను నయం చేసేందుకు 10 మార్గాలు**

1) కార్బోహైడ్రేట్లను తగ్గించే బదులు ఆహార పదార్థాల గ్లైసెమిక్ ఇండెక్స్, గ్లైసెమిక్ లోడ్‌పై దృష్టి పెట్టడం ప్రారంభించండి. రక్తంలో చక్కెర పెరుగుదలను నివారించి నెమ్మదిగా గ్లూకోజ్‌ను విడుదల చేసే ఆహార పదార్థాలను మాత్రమే ఎంచుకోండి.

2) సూక్ష్మ ఖనిజ లోపం ఉందేమో తనిఖీ చేసుకోండి. ముఖ్యంగా మెగ్నీషియం, జింక్, క్రోమియం మొదలైనవి. ప్రీ-డయాబెటిస్ మూల కారణాన్ని అర్థం చేసుకోవడానికి ఇన్సులిన్ ఫాస్టింగ్, HOMA-IR పరీక్షలు చేయించుకోండి.

3) రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేసే కార్టిసాల్ హార్మోన్ నియంత్రించాలంటే రోజూ 7-9 గంటలు తప్పకుండా నిద్రపోవాలి.

4) ప్రీ-డయాబెటిస్‌ను తిప్పికొట్టడానికి అల్పాహారం అతి ముఖ్యమైన భోజనాలలో ఒకటి. అధిక ప్రోటీన్ కలిగిన అల్పాహారం తీసుకోవడంపై దృష్టి పెట్టండి.

5) అసిడిటీని అదుపులో ఉంచుకుంటూ యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడే హోం టిప్స్ ప్రయత్నించండి.

6) వారానికి కనీసం 150 నిమిషాలు కచ్చితంగా వ్యాయామం చేయడం. చురుకైన నడక, సైక్లింగ్ లేదా ఈత కొట్టడం వంటివి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వండి.

7) అదనపు కొవ్వును నివారించేందుకు ప్రయత్నించండి. అలాగే ధూమపానాన్ని నివారించండి. దీనివల్ల, టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

8) గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి.

9) ఒత్తిడి రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, దానిని నిర్వహించడానికి ఆరోగ్యకరమైన మార్గాలు అనుసరించండి.

10) ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్ళు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వండి. వీటి వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు లభించడంతో పాటు కడుపు నిండిన భావన కలిగి బరువు నియంత్రణలో ఉంటుంది. రోజులో 5-6 సార్లు తక్కువ మోతాదులో ఏదొక ఆహారం తీసుకుంటూ ఉండటం అలవాటు చేసుకోండి.




# పదే పదే దగ్గడం.. గుండె జబ్బులకు సంకేతమా ..



పదే పదే దగ్గడం అనేది అనేక ఆరోగ్య సమస్యల లక్షణం కావచ్చు. సాధారణ కారణాలలో జలుబు, ఫ్లూ, యాసిడ్ రిఫ్లక్స్, లేదా అలెర్జీలు ఉంటాయి. కొన్నిసార్లు, ఇది మరింత తీవ్రమైన సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. ఉదాహరణకు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ లేదా ఊపిరితిత్తుల వ్యాధి. కాబట్టి, మీకు ఒక వారం కన్నా ఎక్కువ కాలం దగ్గు ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

మీకు రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు వస్తుంటే, దాన్ని నిరంతర దగ్గుగా పరిగణిస్తారు. ఇది శ్వాస సంబంధిత సమస్యలతో పాటు, కొన్నిసార్లు గుండె సంబంధిత వ్యాధుల సంకేతంగా కూడా ఉండొచ్చు. గుండె బలహీనంగా పనిచేస్తే, రక్తాన్ని సరిగ్గా పంపలేకపోతుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవం చేరుతుంది. దీనిని 'పల్మనరీ కంజెషన్' అంటారు. ఈ ద్రవం వల్ల దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో భారం వంటి లక్షణాలు రావొచ్చు.

దగ్గుతో పాటు కనిపించే గుండె సంబంధిత ఇతర సంకేతాలు:

పడుకుంటే దగ్గు ఎక్కువ అవడం
దగ్గుతో పాటు శ్వాస ఆడకపోవడం
దగ్గిన తర్వాత అలసటగా అనిపించడం
ఛాతీలో తేలికపాటి నొప్పి
దగ్గులో రక్తం కనిపించడం

ఈ లక్షణాలు ఉంటే, ఇది గుండె సంబంధిత సమస్యకు సంకేతంగా ఉండవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

**ప్రతి దగ్గూ గుండె సమస్య కాదు:**

ప్రతి దగ్గూ గుండె సమస్య కావాల్సిన పని లేదు. ఇది ట్యూబర్క్యులోసిస్, బ్రోంకైటిస్ లాంటి ఊపిరితిత్తుల సమస్యల వల్ల కూడా రావచ్చు. కానీ దగ్గుతో పాటు మిగిలిన గుండె లక్షణాలు కనిపిస్తే మాత్రం అలసత్వం చూపకూడదు.

**ఏమి చేయాలి?**

దగ్గు రెండు వారాలకుపైగా ఉంటే తప్పకుండా డాక్టర్‌ను కలవాలి.

దగ్గుతో పాటు మిగతా శరీరంలో అసహజ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి.

ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి ఆహారం, వ్యాయామం పాటించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

మీ ఆరోగ్యం మీద మీరు శ్రద్ధ తీసుకుంటే, అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చు. మీ దగ్గు అలాంటి సంకేతమా అనే అనుమానం ఉంటే, డాక్టర్‌ను కలవడం ఉత్తమం.

# మైగ్రేన్‌తో బాధపడుతున్నారా.. ఈ ఆయుర్వేద చిట్కాలు ట్రై చేయండి..

మైగ్రేన్ అనేది తీవ్రమైన తలనొప్పి కలిగించే ఒక సాధారణ సమస్య. ఇది మెదడులోని నరాలు, రక్తనాళాలలో కలిగే మార్పుల వల్ల వస్తుంది. సాధారణంగా, తలలోని ఒక ప్రాంతంలో విపరీతమైన నొప్పి ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, వికారంగా అనిపించడం, వాంతులు రావడం, చిరాకు, అలసటగా అనిపించడం వంటివి మైగ్రేన్ లక్షణాలు.

మైగ్రేన్ వివిధ కారణాల వల్ల రావచ్చు. జన్యుపరమైన కారణాలు, పర్యావరణ కారకాలు, హార్మోన్ల మార్పులు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటివి మైగ్రేన్‌కు కారణం అవుతాయి. మీకు మైగ్రేన్ లక్షణాలు ఉంటే చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. అయితే, మైగ్రేన్ నుండి ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలతో పాటు ఆయుర్వేద చిట్కాలు కూడా ట్రై చేయవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**ఇంటి నివారణలు**

అల్లం, నిమ్మరసం సమాన పరిమాణంలో కలిపి రోజూ తాగడం వల్ల తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

చల్లటి నీటితో స్నానం చేయండి. ఇది తల వేడిని తగ్గిస్తుంది.

నువ్వులు, కర్పూరం నూనెతో తలకు మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

ఉదయం ఖాళీ కడుపుతో రెండు టీస్పూన్ల దాల్చిన చెక్క నీరు తీసుకోండి.

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలోని వేడి తగ్గడం మాత్రమే కాకుండా తలనొప్పి కూడా తగ్గుతుంది.

**ఆయుర్వేద చిట్కాలు**

ఆయుర్వేదంలో మైగ్రేన్‌ను అర్ధభేదక్ లేదా అర్ధశిషి అని పిలుస్తారు. తలలో ఒక వైపున విపరీతమైన తలనొప్పి కలుగుతుంది.

ప్రతి రోజు ఉదయం, రెండు ముక్కు రంధ్రాలలో రెండు చుక్కల అను నూనె లేదా శతావరి నెయ్యి వేసుకోవడం మంచిది. ఇది మెదడు, నాడీ వ్యవస్థను శుద్ధి చేస్తుంది.

నువ్వుల నూనె, బ్రాహ్మి నూనె లేదా పాలు తలపై పోసుకోవడం మంచిది. ఇది మానసిక విశ్రాంతిని ఇస్తుంది. అలాగే తలనొప్పిని కూడా తగ్గిస్తుంది.

# వ్యాయామం చేసినా బరువు తగ్గడం లేదా..

ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. బరువు తగ్గడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తారు. గంటలు తరబడి ఆసనాలు కూడా చేస్తారు. అయితే, తాము వ్యాయామం చేసినా బరువు తగ్గడం లేదని కొంత మంది అంటుంటారు. కొన్నిసార్లు బరువు తగ్గకపోవడానికి కొన్ని తీవ్రమైన ఆరోగ్య కారణాలు ఉండవచ్చు. వీటిలో థైరాయిడ్ అసమతుల్యత లేదా హార్మోన్ల మార్పులు మొదలైనవి ఉన్నాయి. అయితే, అలాంటి వారు వెంటనే ఈ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఏ వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

**థైరాయిడ్ పరీక్ష**

మీరు బరువు పెరుగుతూ ఉంటే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. ఇది శరీరంలోని థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను తనిఖీ చేయడంలో సహాయపడుతుంది. ఇది జీవక్రియ, శక్తి స్థాయి, బరువు, మానసిక స్థితిని నేరుగా ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే హైపర్ థైరాయిడిజం ఉండి బరువు తగ్గకపోతే, వైద్యుడిని సంప్రదించి థైరాయిడ్ టెస్ట్ చేయించుకోండి. దీని కోసం TSH, T3, T4 అనే పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, కుటుంబంలో థైరాయిడ్ సమస్య ఉన్నారు, అలసట లేదా నీరసంగా ఉన్నవారు ఖచ్చితంగా ఈ పరీక్ష చేయించుకోవాలి.



**హార్మోన్ సంబంధిత సమస్య**

మహిళల్లో బరువు పెరగడానికి ఒక సాధారణ కారణం PCOS లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ కావచ్చు. ఇది హార్మోన్ సంబంధిత సమస్య. ఇది శరీర జీవక్రియను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా బరువు వేగంగా పెరుగుతారు. దానిని తగ్గించడం చాలా కష్టం అవుతుంది. థైరాయిడ్‌ను తనిఖీ చేయడానికి, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్ (TSH, T3, T4), విటమిన్ D, విటమిన్ B12, ఫాస్టింగ్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ టెస్ట్ చేయాలి. దీనితో పాటు, PCOS, హార్మోన్ల ప్రొఫైల్‌ను కూడా చెక్ చేయించుకోవాలి.

**మంచి జీవనశైలి**

బరువు తగ్గడానికి కేవలం వ్యాయామం చేస్తే సరిపోదు. మంచి జీవనశైలి కూడా చాలా ముఖ్యం. చాలా మంది వ్యాయామం చేసిన తర్వాత అవసరమైన దానికంటే ఎక్కువగా తింటారు. సరిగ్గా నిద్రపోరు లేదా ఒత్తిడిలో ఉంటారు. ఇలా ఉండటం వల్ల కూడా బరువు తగ్గడం కష్టమవుతుంది. కాబట్టి, మంచి ఆరోగ్యం కోసం వ్యాయామంతో పాటు మంచిగా నిద్ర పోవడం, సరైన ఆహారం తీసుకోవడం అలాగే మనశ్శాంతిగా ఉండటం చాలా ముఖ్యం. సిగరెట్, మందు అలవాటు ఉంటే మానుకోవడం మరింత మంచిది.



# హెూర్ముజ్ జలసంధిని మూసేస్తాం

**హెచ్చరించిన ఇరాన్**

**ఈ మార్గం ద్వారా భారత్‌కు రోజు 20 లక్షల బ్యారళ్ల చమురు దిగుమతి**

**సెగలు కక్కుతున్న క్రూడాయిల్ ధర**

**దేశ ఎగుమతి-దిగుమతులపైనా ప్రభావం**



న్యూఢిల్లీ: ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడితో పశ్చిమాసియా భగ్గుమంటోంది. దీనికి ప్రతిగా అమెరికాను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇరాన్ ప్రకటించింది. హెూర్ముజ్ జలసంధి మూసివేతతో సహా పలు ప్రతీకార చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు ఈ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇరాన్ హెచ్చరికల ప్రభావం పశ్చిమాసియా దేశాలకు జరిగే భారత ఎగుమతి-దిగుమతులపైనా కనిపిస్తోంది. ముఖ్యంగా హెూర్ముజ్ జలసంధిని మూసివేస్తామన్న ఇరాన్ హెచ్చరిక భారత వాణిజ్య వర్గాలకు వణుకు పుట్టిస్తోంది.

గత ఏడాది పశ్చిమాసియా దేశాలకు మన దేశం 860 కోట్ల డాలర్ల వస్తువులను ఎగుమతి చేసి.. ఆ దేశాల నుంచి 3,310 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. మన దేశం నుంచి ఈ దేశాలకు ప్రధానంగా బాస్మతి బియ్యం, అరటి పండ్లు, నూనె తీసిన సోయా చెక్క, టీ పొడి ఎగుమతవుతాయి. ఆ దేశాల నుంచి ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ, డ్రై ఫ్రూట్స్ దిగుమతవుతాయి. 'ఈ జలసంధిలో నౌకా రవాణాకు ఏ మాత్రం అడ్డంకులు ఏర్పడినా అక్కడి రేవులకు నౌకల రాకపోకలు కష్టమవుతాయి. దాంతో నౌకా రవాణ, బీమా ఖర్చులు పెరిగి, సరుకుల రవాణాకూ ఇబ్బందులు తప్పవు' అని ప్రముఖ మేధో సంస్థ జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ హెచ్చరించారు.

**చమురు ధరల దూకుడు**

భారత ముడి చమురు దిగుమతుల్లో 60-65 శాతం (రోజుకు 20 లక్షల బ్యారళ్లు) హెూర్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇరాన్ ఈ జలసం2ధిని మూసివేసినా.. ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించినా పీపా చమురు ధర 80 నుంచి 100 డాలర్లకు ఎగబాకే ప్రమాదం ఉందని నౌకాదళ మాజీ అధికార ప్రతినిధి కెప్టెన్ డీకే శర్మ (రిటైర్డ్) అంచనా. అంతర్జాతీయ ఆర్థిక నిపుణులైతే ఈ ఉద్రిక్తతలతో పీపా చమురు ధర 130 నుంచి 150 డాలర్ల కూడా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్-మే నెలలో బ్యారల్ 60-65 డాలర్లు పలికిన ముడి చమురు ధర ఇప్పటికే 77 డాలర్లకు చేరింది. పీపా ధర రెండు డాలర్లు పెరిగినా మన ఆయిల్ కంపెనీలు లీటరు పెట్రోలు, డీజిల్‌పై రూ.2 వరకు నష్టపోతాయని అంచనా. ప్రభుత్వ వర్గాలు మాత్రం ప్రస్తుతానికైతే మన వద్ద 3 నెలల అవసరాలకు సరిపడా చమురు నిల్వలు ఉన్నట్టు చెబుతున్నాయి. అయినా తాజా ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని అమెరికా, రష్యా నుంచి మరింత చమురు దిగుమతికి సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పాయి. ఈ నెలలో భారత రిఫైనరీలు రష్యా నుంచి రోజుకు 20-22 లక్షల బ్యారళ్ల చమురు దిగుమతి చేసుకోవాలని చూస్తున్నాయి.

**ఆర్థిక పునాదులకీ దెబ్బే**

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో మన రూపాయి మారకం రేటు కూడా తగ్గుతోంది. ఇప్పుడు అమెరికా నేరుగా రంగంలోకి దిగడంతో వచ్చే కొద్ది రోజుల్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు మరింత క్షీణించి దిగుమతులు బిల్లు తడిసి మోపెడయ్యే ప్రమాదం కనిపిస్తోంది. నెల రోజు ల క్రితం డాలర్‌తో రూ.84.5-85 వద్ద ట్రేడ్ అయిన రూపాయి ఇప్పటికే రూ.86.55కు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఒక రూపాయి పతనమైనా మన చమురు దిగుమతుల బిల్లు రూ.8,000 కోట్ల నుంచి రూ.10,000 కోట్లు పెరుగుతుందని అంచనా. చమురు సెగతో వాణిజ్య, ద్రవ్య లోటూ కొండెక్కి ఆర్థిక పునాదులు దెబ్బతినే ప్రమాదం కనిపిస్తోంది.

# డిజిటల్ చెల్లింపుల మోసాల కట్టడికి డీపీఐపీ

**ఆర్‌బీఐ సారథ్యంలో ప్రత్యేక ప్లాట్‌ఫామ్**

న్యూఢిల్లీ: నానాటికీ పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల మోసాలను నివారించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పర్యవేక్షణ, మార్గదర్శకంలో ప్రధాన ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు డిజిటల్ చెల్లింపుల నిఘా వేదిక (డీపీఐపీ) అభివృద్ధి చేయనున్నాయి. వాస్తవికత ఆధారిత నిఘా నివేదికలు పంచుకోవడం, సేకరించడం ద్వారా ఈ వేదిక మోసపూరిత లావాదేవీలకు అడ్డుకట్ట వేస్తుంది. ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్‌ను ఉత్తేజితం చేస్తుంది. ఇందుకు సంబంధించిన సంస్థాగత నిర్మాణాన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు చేపడతాయి. ఈ వ్యవస్థ నిర్మాణంపై చర్చించేందుకు ఈ నెల ప్రారంభంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇటు ఆర్‌బీఐకి, అటు ప్రభుత్వానికి అగ్రప్రాధాన్యంలో ఉన్న అంశం కావడం వల్ల రాబోయే కొద్ది నెలల్లో ఈ వేదిక పని చేయడం ప్రారంభిస్తుందంటున్నారు. 5 నుంచి 10 బ్యాంకులను సంప్రదించి డీపీఐపీ నమూనా తయారుచేసే పని ఆర్‌బీఐ ఇన్నోవేషన్ హబ్‌కు (ఆర్‌బీఐహెచ్) అప్పగించారు.







# కొలువుల మార్కెట్‌పైనా ఉద్రిక్తతల ప్రభావం

**నియామకాలు పక్కన పెడుతున్న కంపెనీలు.. జీనియస్ కన్సల్టెంట్స్**

ముంబై: భౌగోళిక ఉద్రిక్తల ప్రభావం మన దేశంలోని కొలువుల మార్కెట్‌పైనా కనిపిస్తోంది. కంపెనీలు నియామకాలకు ఏమాత్రం సాహసించడం లేదు. ఉన్న ఉద్యోగులతోనే నెట్టుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కంపెనీలకు మానవ వనరుల సేవలు అందించే 'జీనియస్ కన్సల్టెంట్స్' అనే సంస్థ ఈ మేరకు ఒక సర్వే విడుదల చేసింది. గత నెల 12 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ఈ సంస్థ ఇందుకోసం వివిధ రంగాలకు చెందిన 2,006 మంది ఉద్యోగులను ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ చేసి ఈ సర్వేను విడుదల చేసింది. ఒక వేళ నియామకాలు తప్పనిసరైనా కంపెనీలు కొద్ది మందితో సరిపెడుతున్నాయి. కొన్ని కంపెనీలైతే కాంట్రాక్టు పద్ధతిలో లేదా ఫ్రీలాన్స్ పద్ధతిలో పనులు కానిచ్చేస్తున్నాయని ఆ సర్వేలో తేలింది. ఈ సర్వేలో పాల్గొన్న ఉద్యోగుల్లో 63 శాతం మంది తమ కంపెనీలు నియామకాలు పూర్తిగా పక్కన పెట్టడం లేదా తగ్గించాయని చెబితే 15 శాతం మంది మాత్రం తమ కంపెనీలు కాంట్రాక్టు ఉద్యోగులు లేదా ఫ్రీలాన్సింగ్ పద్ధతిలో పనులు చేసే వారి వైపు మొగ్గు చూపుతున్నట్టు చెప్పారు.

# డయాగ్నోస్టిక్స్ సేవల్లోకి అమెజాన్

**ఇంటి దగ్గరే శాంపిల్స్ సేకరణ**

**హైదరాబాద్ సహా మరో ఐదు నగరాల్లో అందుబాటులోకి**

న్యూఢిల్లీ: ఈ- కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా.. తన ఆరోగ్య సేవల విభాగాన్ని మరింత విస్తరించింది. 'అమెజాన్ డయాగ్నోస్టిక్స్' పేరుతో హెూమ్ సర్వీస్ సేవలను ఆదివారం ప్రారంభించింది. వినియోగదారులు ఆరోగ్య పరీక్షల కోసం అమెజాన్ యాప్‌లో బుక్ చేసుకుంటే ల్యాబ్ టెక్నీషియన్లు ఇంటికే వచ్చి రక్తం లేదా ఇతర శాంపిల్స్‌ను తీసుకునేలా ల్యాబ్ టెస్టుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్ భాగస్వామ్యంతో అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. అమెజాన్ డయాగ్నోస్టిక్స్‌తో 800కి పైగా ఆరోగ్య పరీక్షలకు బుకింగ్స్, అపాయింట్‌మెంట్స్‌తో పాటు డిజిటల్ ఫార్మాట్‌లో రిపోర్టులను పొందే సదుపాయాన్ని కల్పిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సహా ముంబై, బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా సహా 450కి పైగా పిన్‌కోడ్స్ పరిధిలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అమెజాన్ తెలిపింది.






# అప్రమత్తంగా ఉండటం బెటర్

ఈ వారం ఇన్వెస్టర్లు మరింత అప్రమత్తతో వ్యవహరించటం మంచిది. ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో అమెరికా చేరిపోవటంతో ఇరాన్ మద్దతు దేశాలు జోక్యం చేసుకునే పరిస్థితులు నెలకొనాన్నయి. ఇది ప్రపంచ మార్కెట్లలో అస్థిరతకు దారి తీసే అవకాశం ఉంది. దీంతో సూచీలు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యే అవకాశం ఉంది. ట్రంప్ ప్రకటించిన 90 రోజుల టారిఫ్ ఉపశమనం గడువు సమీపిస్తుండటంతో ఫార్మా, మెటల్, ఎనర్జీ షేర్లపై ఒత్తిడి కనిపిస్తోంది.

**స్టాక్ రికమండేషన్స్**

భారత్ ఎలక్ట్రానిక్స్: ఈ షేరు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతోంది. కొన్ని రోజులుగా మూమెంటమ్ బాగుంది. వాల్యూమ్ గణనీయంగా పెరుగుతోంది. కొత్త ఆర్డర్లు వస్తుండటంతో ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. గత శుక్రవారం 2.4 శాతం లాభంతో రూ.408 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.400 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.445/480 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.365 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

ఇండస్ టవర్: ఈ షేరుకు చాలా అనుకూలతలు కనిపిస్తున్నాయి. వీక్లీ, మంత్లీ, క్వార్టర్లీ, ఇయర్లీ కాల వ్యవధుల్లో నిఫ్టీ రిటర్న్‌ను క్రమంగా అధిగమిస్తోంది. ప్రస్తుతం ఈ షేరు చక్కని రిస్క్ రివార్డు రేషియోతో అందుబాటులో ఉంది. గత శుక్రవారం 3.76 శాతం లాభంతో రూ.400 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.380/390 శ్రేణిలో ప్రవేశించి రూ.470 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.360 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

సీడీఎస్ఎల్: తాజా బ్రేకౌట్ తర్వాత ఈ షేరు పుల్‌బ్యాక్ అయ్యింది. ప్రస్తుతం కన్సాలిడేషన్ కొనసాగుతోంది. నిఫ్టీతో పోలిస్తే పటిష్ఠతను కనబరుస్తోంది. గత శుక్రవారం రూ.1,685 వద్ద క్లోజైన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,650 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,900 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,630 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

రిలయన్స్ ఇండస్ట్రీస్: ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయంగా కనిపిస్తోంది. రూ.1,450 స్థాయిలో కన్సాలిడేట్ అవుతోంది. ఒడుదొడుకులకు లోనవ్వటం లేదు. పైగా గత నెల గరిష్ఠాన్ని బ్రేక్ చేయటమే కాకుండా నిఫ్టీతో పోలిస్తే మెరుగ్గా ట్రేడవుతోంది. గత శుక్రవారం రూ.1,466 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,430/1,450 స్థాయిలో ప్రవేశించి రూ.1,560 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,400 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

పవర్‌గ్రిడ్: కొన్ని నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో కొనసాగిన ఈ షేరు మార్చినుంచి టర్న్ అరౌండ్ అయ్యింది. 30 శాతం వరకు పెరిగాక మళ్లీ హెడ్‌లైన్ సప్లయ్ రావటంతో తగ్గాయి. గత శుక్రవారం గణనీయమైన వాల్యూమ్‌తో 2.2% లాభంతో రూ.293 వద్ద క్లోజైంది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.280 పై స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.355 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.270 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ హెూం లోన్ వడ్డీ రేట్ల తగ్గింపు

LIC HFL
LIC HOUSING FINANCE LTD

ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపింది. శనివారం కొత్త గృహ రుణాలపై వడ్డీ రేటును 50 బేసిస్ పాయింట్లు (0.50%) తగ్గించినట్లు ప్రకటించింది. ఈ సవరణతో కొత్త గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పుడు 7.50% నుంచి మొదలవుతాయి. ఈ మార్పు జూన్ 19 నుంచి, సంస్థ 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమలులోకి వచ్చింది. ఈ నిర్ణయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ ఇటీవల ప్రకటించిన రెపో రేటు తగ్గింపులను అనుసరించి తీసుకున్నారు.

**కస్టమర్లకు ప్రయోజనం**

ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఈ ప్రయోజనాన్ని కొత్త గృహ రుణ కస్టమర్లకు అందజేస్తూ, రుణాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మా సంస్థ 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గృహ యాజమాన్యాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ త్రిభువన్ తెలిపారు. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు, ఆర్‌బీఐ నిర్ణయాలకు అనుగుణంగా కస్టమర్లకు ప్రయోజనాలను అందిస్తున్నారు. ఈ చర్యతో మధ్యస్థ ఆదాయ విభాగాలలో గృహ డిమాండ్‌కు మరింత ఊపు వస్తుందని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

**ఇతర బ్యాంకులు కూడా**

ఈ వారం ప్రారంభంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెపో రేటు తగ్గింపును అనుసరించి తన రుణ రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ తగ్గింపుతో ఎస్‌బీఐ రెపో లింక్డ్ లెండింగ్ రేట్ 7.75%కి చేరుకుంది. అలాగే, ఎస్‌బీఐ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేట్ కూడా 8.65% నుంచి 8.15%కి తగ్గించారు. ఈ సవరణలు జూన్ 15 నుంచి అమలులోకి వచ్చాయి. ఆర్‌బీఐ చర్యను అనుసరించి, చాలా బ్యాంకులు తమ రుణ రేట్లను తగ్గించాయి. తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా తన రుణ రేటును తగ్గించి, 3 కోట్ల రూపాయల కంటే తక్కువ మొత్తంతో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు గరిష్టంగా 6.6% వడ్డీ రేటును అందిస్తోంది.

# స్వల్ప ఆధిక్యం




## భారత్ రెండో ఇన్నింగ్స్ 90/2
## ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 465 ఆలౌట్
## రాణించిన బ్రూక్
## ఐదు వికెట్లతో చెలరేగిన బుమ్రా




లీడ్స్: ఫీల్డింగ్ వైఫల్యానికి తోడు బుమ్రా (5/83) మినహా ఇతర బౌలర్లు పెద్దగా రాణించకపోయినా... భారత్‌కు ఆరు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఊరట దక్కింది. తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 90/2 స్కోరుతో ఆడుతోంది. క్రీజులో రాహుల్ (47), కెప్టెన్ గిల్ (6) ఉన్నారు. ఇప్పటికి 96 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్‌కు నాలుగో రోజు ఆట కీలకం కానుంది. బ్యాటర్లు ఏ మేరకు క్రీజులో నిలుస్తారన్నదానిపై ఇంగ్లండ్ ఛేదన ఆధారపడి ఉంటుంది. గెలుపుపై ఆశలు పెట్టుకోవాలంటే కనీసం 300 లక్ష్యమైనా ఆతిథ్య జట్టు ముందుంచాలి. ఇక హ్యారీ బ్రూక్ (99) ఎదురుదాడికి టెయిలెండర్లు కూడా సహకరించడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది. పోప్ (106), స్మిత్ (40), వోక్స్ (38) రాణించారు. బుమ్రాకు 5, ప్రసిద్ధ్‌కు 3, సిరాజ్‌కు 2 వికెట్లు పడ్డాయి. అయితే ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో భారత ఫీల్డర్లు మొత్తం ఐదు క్యాచ్‌లను వదిలేయగా ఇందులో బుమ్రా బౌలింగ్‌లోనివే నాలుగు ఉండడం గమనార్హం. జైస్వాల్ మూడింటిని నేలపాలు చేశాడు.

**బ్రూక్ జోరు**

209/3 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ బ్యాటర్లు దూకుడు ప్రదర్శించారు. తొలి సెషన్‌లో ఆకాశం మేఘావృతానికి తోడు గాలి ఎక్కువగానే వీచినా భారత పేసర్లు బంతిని స్వింగ్ చేయలేకపోయారు. దీనికి తోడు ఫీల్డింగ్ వైఫల్యం ప్రత్యర్థికి కలిసొచ్చింది. ముఖ్యంగా బ్రూక్ ఎదురుదాడికి తొలి సెషన్‌లో జట్టు 28 ఓవర్లలో 118 రన్స్ సాధించింది. అయితే సెంచరీ హీరో పోప్‌ను ఆరంభంలోనే ప్రసిద్ధ్ అవుట్ చేయగా.. కెప్టెన్ స్టోక్స్ (20)తో కలిసి బ్రూక్ ఐదో వికెట్‌కు 51 పరుగులు జత చేశాడు. కానీ బ్రూక్ 46 పరుగుల వద్ద ఉన్నప్పుడు పంత్ క్యాచ్ వదిలేశాడు.

**మరింత వేగంగా..:**

రెండో సెషన్‌లో ఇంగ్లండ్ ఆటలో మరింత వేగం పెరిగింది. సిరాజ్, ప్రసిద్ధ్ ధారాళంగా రన్స్ ఇవ్వడంతో ఆ జట్టు 23.4 ఓవర్లలో 138 పరుగులు సాధించింది. పేసర్ బుమ్రా మాత్రం ఐదు వికెట్ల ఫీట్‌ను అందుకున్నాడు. లంచ్ బ్రేక్ తర్వాత సిక్సర్‌తో ఊపు మీదున్న స్మిత్‌ను పేసర్ ప్రసిద్ధ్ వెనక్కిపంపాడు. అయితే అప్పటికే ఆరో వికెట్‌కు బ్రూక్-స్మిత్ జోడీ 73 పరుగులను జత చేయగలిగింది. ఆ తర్వాత కూడా బ్రూక్ జోరు తగ్గలేదు. 80 ఓవర్ల తర్వాత భారత్ రెండో కొత్త బంతిని తీసుకున్నా ఫలితం కనిపించలేదు. దీనికి తోడు బ్రూక్ 82 పరుగుల వద్ద ఉన్నప్పుడు స్లిప్‌లో జైస్వాల్ సులువైన క్యాచ్‌ను వదిలేశాడు. కానీ సెంచరీకి పరుగు దూరంలో ప్రసిద్ధ్ షార్ట్ పిచ్ బాల్‌కు బ్రూక్ క్యాచ్ అవుటయ్యాడు. చివర్లో టెయిలెండర్లతో కలిసి వోక్స్ చెలరేగాడు. అటు ఇంగ్లండ్‌కు ఆధిక్యం ఖాయమనిపించిన దశలో కార్స్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా.. వోక్స్, టంగ్ (11)లను బుమ్రా అవుట్‌చేసి భారత్‌కు 6 పరుగుల ఆధిక్యం అందించాడు.

**నిలకడగా..:**

భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ జైస్వాల్ (4) నాలుగో ఓవర్‌లోనే వెనుదిరిగినా.. సాయి సుదర్శన్‌తో కలిసి మరో ఓపెనర్ రాహుల్ పరిస్థితిని చక్కదిద్దాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన సుదర్శన్ ఈసారి ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. 24 పరుగుల వద్ద సుదర్శన్ క్యాచ్‌ను డకెట్ వదిలేశాడు. అయితే కాసేపటికే అతడిని స్టోక్స్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. 24వ ఓవర్‌లో వర్షం రావడం, అప్పటికే సమయం ఆరు కావడంతో మూడో రోజు ఆటను ముగించారు.

**అంపైర్‌పై పంత్ అసహనం**

మూడో రోజు ఆటలో ఫీల్డ్ అంపైర్ క్రిస్ గఫానీపై కీపర్ పంత్ అసహనం వ్యక్తం చేశాడు. తొలి సెషన్‌లో బంతి మార్చుమని కెప్టెన్ గిల్, బౌలర్లు పలుమార్లు కోరినా అంపైర్ తోసిపుచ్చాడు. పంత్ కూడా ఇదే విషయం మరోసారి అడగడంతో బంతిని గాగ్‌లో చెక్ చేసి కుదరదన్నాడు. పంత్ ఆగ్రహంతో ఆ బంతిని విసురుగా విసిరేసి అక్కడి నుంచి ముందుకు కదిలాడు. అయితే 75వ ఓవర్‌కు ముందు మరోసారి భారత్ అభ్యర్థన మేరకు అంపైర్ చెక్ చేస్తే ఈసారి గాగ్ టెస్టులో విఫలం కావడంతో మరో బంతినిచ్చారు.

**నల్ల బ్యాడ్జీలతో..**

ఇంగ్లండ్ మాజీ పేసర్ 61 ఏళ్ల డేవిడ్ వాలెంటైన్ లారెన్స్ అరుదైన మోటార్ న్యూరాన్ జబ్బుతో మరణించాడు. దీంతో అతడికి నివాళిగా ఆదివారం ఆటలో భారత్-ఇంగ్లండ్ ఆటగాళ్లు తమ చేతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి బరిలోకి దిగారు. ఇంగ్లండ్ తరఫున 1988-1992 మధ్యకాలంలో డేవిడ్ ఐదు టెస్టుల్లో 18, ఒక వన్డేలో 4 వికెట్లు తీశాడు.

**స్కోరుబోర్డు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 471 ఆలౌట్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి) కరుణ్ (బి) బుమ్రా 4బీ డకెట్ (బి) బుమ్రా 62బీ పోప్ (సి) పంత్ (బి) ప్రసిద్ధ్ 106బీ రూట్ (సి) కరుణ్ (బి) బుమ్రా 28బీ బ్రూక్ (సి) శార్దూల్ (బి) ప్రసిద్ధ్ 99బీ స్టోక్స్ (సి) పంత్ (బి) సిరాజ్ 20బీ స్మిత్ (సి) సాయి సుదర్శన్ (బి) ప్రసిద్ధ్ 40బీ వోక్స్ (బి) బుమ్రా 38బీ కార్స్ (బి) సిరాజ్ 22బీ టంగ్ (బి) బుమ్రా 11బీ బషీర్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 34బీ మొత్తం: 100.4 ఓవర్లలో 465 ఆలౌట్. వికెట్ల పతనం: 1-4, 2-126, 3-206, 4-225, 5-276, 6-349, 7-398, 8-453, 9-460, 10-465బీ బౌలింగ్: బుమ్రా 24.4-5-83-5బీ సిరాజ్ 27-0-122-2బీ ప్రసిద్ధ్ 20-0-128-3బీ జడేజా 23-4-68-0బీ శార్దూల్ 6-0-38-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) స్మిత్ (బి) కార్స్ 4బీ రాహుల్ (బ్యాటింగ్) 47బీ సాయి సుదర్శన్ (సి) క్రాలే (బి) స్టోక్స్ 30బీ గిల్ (బ్యాటింగ్) 6బీ ఎక్స్‌ట్రాలు: 3 మొత్తం: 23.5 ఓవర్లలో 90/2. వికెట్ల పతనం: 1-16, 2-82బీ బౌలింగ్: వోక్స్ 6-2-18-0బీ కార్స్ 5-0-27-1బీ టంగ్ 5-0-15-0బీ బషీర్ 2.5-1-11-0బీ స్టోక్స్ 5-1-18-1.

## చాన్సిస్తే కోచ్‌గా పనిచేస్తా

**న్యూఢిల్లీ:** భవిష్యత్‌లో టీమిండియా ప్రధాన కోచ్‌గా పనిచేయాలనుందని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపాడు. అలాగే రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆసక్తి తనకెంతమాత్రం లేదని తేల్చాడు. '2013లో క్రికెట్ నుంచి తప్పుకొన్నాక బీసీసీఐ అధ్యక్షుడిగా పనిచేశా. నాకింకా 53 ఏళ్లే కాబట్టి భవిష్యత్ ఎలా ఉంటుందో చూద్దాం. నాకైతే కోచ్‌గా చేయాలని ఉంది. కోచ్ గంభీర్‌కు అంకితభావం ఎక్కువ. ఈ ఇంగ్లండ్ సిరీస్ అతడికి కీలకం కానుంది. ఇక రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదు. ముఖ్యమంత్రి పదవిస్తానన్నా అందులోకి వెళ్లను' అని గంగూలీ స్పష్టం చేశాడు.

**రోహిత్-కోహ్లీలకు అంత ఈజీకాదు**

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027లో జరిగే వన్డే వరల్డ్‌కప్ దాకా ఆడడం అంత సులువైన విషయం కాదని గంగూలీ అన్నాడు. 'వరల్డ్‌కపనకు ముందు భారత జట్టు సుమారు 27 వన్డేలు ఆడుతుంది. అంటే ఏడాదికి సుమారు 15 మ్యాచ్‌లు ఆడాల్సిరావడం వారిద్దరికీ కష్టమైన విషయం' అని సౌరవ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు 2003 వన్డే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక చేయనందుకు లక్ష్మణ్ తనతో మూడు నెలలపాటు మాట్లాడలేదని అప్పట్లో కెప్టెన్‌గా ఉన్న దాదా చెప్పాడు. ఆ వరల్డ్‌కప్‌లో లక్ష్మణ్ స్థానంలో దినేష్ మోంగియాను తీసుకున్నారు.





## టీ20 ప్రపంచ కప్‌నకు
# కెనడా అర్హత

ఒంటారియో (కెనడా): కెనడా జట్టు వచ్చే ఏడాది జరిగే పురుషుల టీ20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధించింది. అమెరికా క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో కెనడా ఏడు వికెట్లతో బహామ్‌సను చిత్తు చేసింది. ఐదు మ్యాచ్‌ల్లో ఆ జట్టుకిది వరుసగా ఐదో విజయం. కెనడా బౌలర్ల ధాటికి తొలుత ప్రత్యర్థి 19.5 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కెనడా 5.3 ఓవర్లలో ఛేదించింది. ఇక 20 దేశాలు తలపడే మెగా టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఉన్న గ్రూపునుంచే కెనడా తలపడుతుంది. ఆఫ్రికా క్వాలిఫయర్స్ నుంచి రెండు, ఆసియా-ఈఏపీ క్వాలిఫయర్స్‌నుంచి మూడు, యూరప్ క్వాలిఫయర్స్ నుంచి రెండు జట్లు వరల్డ్ కప్‌నకు అర్హత సాధించనున్నాయి.

# సంబరాల నిబంధనలు కఠినతరం

### బెంగళూరు ఘటన నేపథ్యంలో బీసీసీఐ నిర్ణయం




**న్యూఢిల్లీ:** ఐపీఎల్ విజేత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంబరాలు తీవ్ర విషాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది. ఇక మీదట ఐపీఎల్ విక్టరీ ఈవెంట్‌ను నిర్వహించాలనుకొంటే బోర్డు రూపొందించిన నిబంధనలను కచ్చితంగా అనుసరించాల్సిందేనని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. బోర్డు రూల్స్ ప్రకారం ఇక మీదట టైటిల్ నెగ్గిన 3-4 రోజుల్లోపు సంబరాలకు అనుమతిలేదు. అలాగే హడావుడిగా ఏ కార్యక్రమాన్నీ నిర్వహించకూడదు. ఏ విధమైన సెలెబ్రేషన్స్ చేయాలన్నా బీసీసీఐ నుంచి ముందస్తుగా లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు, స్థానిక సంస్థల నుంచి క్లియరెన్స్ తప్పనిసరి. పరేడ్‌లో పాల్గొనే జట్టుకు 4-5 అంచెల భద్రతను ఏర్పాటు చేయాలి. ఎయిర్‌పోర్ట్ నుంచి ఈవెంట్ వేదిక వరకు తగినంత భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఈవెంట్ సందర్భంగా ఆటగాళ్లకు, సహాయ సిబ్బందికి కట్టుదిట్టమైన రక్షణ ఉండేలా చూసుకోవాలి. ఈనెల 4న బెంగళూరులో నిర్వహించిన ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో తొక్కిసలాట కారణంగా 11 మంది మృతి చెందగా.. ఎంతో మంది గాయాలపాలయ్యారు. ప్రమాదాన్ని ముందే ఊహించిన బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు అనుమతి నిరాకరించినా.. ఫ్రాంచైజీ మాత్రం విక్టరీ పరేడ్‌ను ప్రకటించింది. చిన్నస్వామి స్టేడియం వద్దకు సామర్థ్యానికి మించి ఫ్యాన్స్ చేరుకోవడం తొక్కిసలాటకు దారితీసింది. ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కర్ణాటక ప్రభుత్వం బీసీసీఐ, ఫ్రాంచైజీనే దీనికి బాధ్యత వహించాలని చెప్పింది.

# పెద్ది పవర్‌ఫుల్ మూమెంట్

అగ్రహీరో రామ్‌చరణ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ప్రస్తుతం భారీ యాక్షన్ నైట్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా డీవోపీ రత్నవేలు 'పెద్ది' సెట్స్ నుంచి పవర్‌ఫుల్ మూమెంట్‌ను షేర్ చేశారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో భారీ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు సోషల్ మీడియాలోని తన వ్యక్తిగత ఖాతా ద్వారా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన షేర్ చేసిన స్టిల్‌లో రామ్‌చరణ్ ఇంటెన్స్, అండ్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహ్మాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.





# మృణాల్ ను వాడుకుంటారా? సైడ్ చేస్తారా?

కొన్ని సినిమాల్లో కథ కంటే క్యాస్టింగ్ మరింత ఇంట్రెస్ట్ ను కలిగిస్తోంది. బాలీవుడ్ సీక్వెల్స్ అయితే క్యాస్టింగ్ విషయంలో చాలా మిస్టరీగా ఉంటాయి. ఈ నేపథ్యంలో త్వరలో రిలీజ్ కాబోతున్న ఓ బాలీవుడ్ సినిమా క్యాస్టింగ్ విషయంలో ఆసక్తిని కలిగిస్తోంది. జులై లో రిలీజ్ కానున్న సన్ ఆఫ్ సర్దార్2 క్యాస్టింగ్ ఇప్పుడు అందరిలోనూ ఇంట్రెస్ట్ ను పెంచుతోంది.

దానికి కారణం ఈ సినిమాతో పంజాబీ స్టార్ నటి నీరూ బజ్వా బాలీవుడ్ లోకి అడుగుపెడుతుంది. ఈ సినిమా సన్ ఆఫ్ సర్దార్ కు సీక్వెల్ గా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సన్ ఆఫ్ సర్దార్ సినిమా రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన మర్యాద రామన్నకు రీమేక్ గా తెరకెక్కి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు దానికి సీక్వెల్ గా వస్తున్న సినిమా మంచి కథతో ఆడియన్స్ ను మెప్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక అసలు విషయానికొస్తే సన్ ఆఫ్ సర్దార్2 సినిమాలో అజయ్ దేవగణ్ భార్యగా నీరూ బజ్వా నటిస్తోందని వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. పంజాబీ సినీ ఇండస్ట్రీలో నీరూ బజ్వాకు మంచి ఆదరణ ఉంది. ఆ జనాదరణ సన్ ఆఫ్ సర్దార్ ఫ్రాంచైజ్ కు కొత్త ఆడియన్స్ ను తీసుకొస్తుందని, ఈ సినిమాలో నీరూ బజ్వా క్యారెక్టర్ చాలా గణనీయంగా ఉంటుందని అంటున్నారు. నీరూ అజయ్ దేవగణ్ భార్య పాత్రలో నటిస్తుంటే మరి మృణాల్ ఠాకూర్ ఏ పాత్రలో కనిపించనుందని ఇప్పుడు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సౌత్ లో మంచి హీరోయిన్ గా పేరు తెచ్చుకుని స్టార్ స్టేటస్ ను తెచ్చుకున్న మృణాల్ కు కూడా భారీ ఎత్తున ఫ్యాన్స్ ఉన్నారు. ఇప్పటివరకు మృణాల్ బాలీవుడ్ లో పలు సినిమాలు చేసినప్పటికీ అమ్మడికి ఇంకా చెప్పుకోదగ్గ హిట్ మాత్రం దక్కలేదు.



# కళ్యాణి ప్రియదర్శన్.. ది బాస్ లేడీ వైబ్స్

క్యూట్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్న ఈ బ్యూటీ ఎవరో పరిచయం చేయాలా? .. అసలు పరిచయమే అవసరం లేని పేరు- కళ్యాణి ప్రియదర్శన్. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తె. బలమైన సినీనేపథ్యం నుంచి వచ్చిన కళ్యాణి బహుభాషల్లో నటిగా వెలిగిపోతోంది. ఓవైపు మలయాళం, మరోవైపు తెలుగు, తమిళంలోను నటిస్తూ బిజీగా ఉంది.

కళ్యాణి ప్రస్తుతం జెనీ అనే తమిళ చిత్రంలో నటిస్తోంది. దీంతో పాటు %-%ఒడం కుతిర చదుం కుతిర%-% అనే మలయాళ చిత్రం, లోకా- చాప్టర్ 1 (చంద్ర) అనే మలయాళ సూపర్ హీరో ఫిలింలోను నటిస్తూ బిజీగా ఉంది. లోకా చాప్టర్ 1 సినిమాని దుల్కార్ సల్మాన్ సహభాగస్వామిగా నిర్మిస్తున్నారు.

కళ్యాణి సోషల్ మీడియాల్లోను బిజీగా ఉంది. ఈ బబ్లీ బ్యూటీ ఇటీవల కొంత ట్రెడిషన్ కి ఆవల ట్రెండీ లుక్స్ లో కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ఇంతకుముందే కళ్యాణి బికినీ లుక్ ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఇప్పుడు ట్రెడిషనల్ వైట్ టాప్, బ్రౌన్ ట్రాక్ ధరించి అదిరిపోయే ఫోజు ఇచ్చింది. ఆ భుజానికి తగిలించిన వైట్ హ్యాండ్ బ్యాగ్, బ్లాక్ గాగుల్స్, ఐఫోన్... కళ్యాణి ఇస్టయిల్ ప్రతిదీ కుర్రకారును ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కళ్యాణి కెరీర్ గ్రాఫ్‌ని పరిశీలిస్తే కొన్ని ఆసక్తికర చిత్రాల్లో నటించింది. ఈ భామ ప్రారంభం అసిస్టెంట్ ప్రొడక్షన్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆమె తెలుగు చిత్రం హలో (2017)లో కథానాయికగా నటనా రంగ ప్రవేశం చేసింది. ఉత్తమ ఆరంగేట్ర కథానాయికగా ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత హీరో (2019)తో తమిళ సినీ రంగంలో ప్రవేశించింది. వారణే అవశ్యముండ్ (2020)తో మలయాళ సినిమాకు పరిచయమైంది. ఆ తర్వాత చిత్రలహరి (2019), మానాడు (2021), హృదయం (2022), తాల్లుమాళ (2022), బ్రో డాడీ (2022) చిత్రాల్లో నటించింది. వీటిలో చివరిదానికి ఆమె మలయాళంలో ఉత్తమ నటిగా సైమా అవార్డును గెలుచుకుంది. ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తూ కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది.

# డ్యూడ్‌లో కురళ్‌గా

లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాల ఫేం ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా రూపొందుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డ్యూడ్'. 'ప్రేమలు'ఫేం మమిత బైజూ కథానాయిక. కీర్తిశ్వరన్ దర్శకుడు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఆదివారం కథానాయిక మమితా బైజు పుట్టినరోజు సందర్భంగా, ఆమెకు శుభాకాంక్షలు అందిస్తూ..

ఇందులో ఆమె పోషిస్తున్న 'కురళ్' పాత్రను పరిచయం చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. బ్యూటీ అడ్ చార్మ్‌తో యువతను ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో మమిత బైజు కనిపిస్తున్నారు. శరత్‌కుమార్, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: సాయి అభ్యంకర్.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com